VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
//www.victoriaoverseas.com
AAERI
QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 109, పేజీలు - 08

ఆదివారం, ఆగష్టు 18, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



## కేసీఆర్‌పై విలీనం జోస్యాలు

### - ఎంతవరకు ఫలిస్తాయి.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీలో భారత రాష్ట్ర సమితి విలీనం అవుతుంది. దానికి అనేక కారణాలు ఉన్నాయి. మీరు చూస్తూ ఉండండి ఇది త్వరలో నెరవేరుతుంది అని బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హోదాలో ఇటీవల చేసిన వ్యాఖ్యలు. ఆయన అలా మాట్లాడాడో లేదో వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు కేసీఆర్ తన పార్టీని బీజేపీలో విలీనం చేస్తారని, ఆయన గవర్నర్ అయిపోతారని, కేటీఆర్ కు ఏదో ఒక పదవి వస్తుందని, హరీష్ రావు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడవుతారని అన్నారు. నిజానికి పై వ్యాఖ్యలు కింది స్థాయి నాయకులు చేస్తే పెద్దగా విలువ ఉండేది కాదు. వాటిని లెక్కలోకి తీసుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. ఆ వ్యాఖ్యలు చేసింది సాక్షాత్తు బండి సంజయ్, రేవంత్ రెడ్డి కాబట్టి పరిగణలోకి తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. అయితే వారు చేసినట్టుగా భారత రాష్ట్ర సమితి విలీనం సాధ్యమవుతుందా.? అది అంత సులభమా.? అలా చేస్తే భారత రాష్ట్ర సమితికి ఎలాంటి లాభం చేకూరుతుంది అనేవి డిబేటబుల్ ప్రశ్నలు. భారత రాష్ట్ర సమితిని విలీనం చేస్తామని అంటున్న మాటలు ఇవాల్టివి కావు. గతంలో 2004 లో కాంగ్రెస్ పార్టీతో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పొత్తు పెట్టుకుంది. అప్పట్లో హరీష్ రావు మంత్రి అయ్యారు. కెసిఆర్ కేంద్ర మంత్రి అయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి బయటికి వచ్చింది. 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ రాష్ట్ర సమితి విలీనం అవుతుందని వార్తలు వినిపించాయి. అయితే అవి వాస్తవరూపం దాల్చలేదు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. 2018 ఎన్నికల్లోనూ 6లో ▶

## చిక్కుల్లో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

### - 'ముడా' కేసులో విచారణకు గవర్నర్ అనుమతి

- రూ. వేల కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు ఆరోపణలు
- విలువైన భూముల కేటాయించడం పట్ల అభ్యంతరం
- లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన సామాజిక ఉద్యమకారులు



**బెంగళూరు (ప్రశ్న న్యూస్)** కర్ణాటక ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య చిక్కుల్లో పడ్డారు. కర్ణాటకలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోన్న మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార (ముడా) కుంభకోణం కేసులో సిద్ధూ విచారణను ఎదుర్కొనున్నారు. సిద్ధరామయ్య కనుసన్నల్లోనే ఈ కుంభకోణం జరిగిందనేది ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. దీంతో సిద్ధరామయ్యకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ కేసులో ముఖ్యమంత్రిని విచారించేందుకు కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ అనుమతి ఇచ్చారు. 6లో ▶

## ధవళేశ్వరం ఇరిగేషన్ ఆఫీసు వద్ద పత్రాలు దగ్ధం

### - పోలవరానికి సంబంధించినవని ఆరోపణలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఇటీవల అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో అగ్నిప్రమాదం జరిగి, కీలక డాక్యుమెంట్స్ దగ్దం కావడం తెలిసిందే. తాజాగా తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో ఇలాంటి సీన్ రిపీట్ అయింది. ధవళేశ్వరం ఇరిగేషన్ కార్యాలయం సంబంధించిన కొన్ని పత్రాలు కాలిపోయాయి. అవి పోలవరం ఎడమ ప్రధాన కాలువ భూసేకరణ పత్రాలు దగ్ధం అంటూ ప్రచారం జరిగింది. డిప్యూటీ కలెక్టర్ వేదవల్లి ఇరిగేషన్ ఆఫీసుకు వెళ్లి కాలి బూడిదైన దస్త్రాలు పరిశీలించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ వేదవల్లి మీడియాతో మాట్లాడుతూ ధవళేశ్వరం ఇరిగేషన్ ఆర్%డ%ఆర్ ఆఫీసు బయట కొన్ని డాక్యుమెంట్స్ దగ్ధమయ్యాయని సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. ఎన్ఎంసీ వన్ పేపర్స్ తగల బెట్టారని 6లో ▶

## ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

### - రాజకీయాలపై చర్చలు.?

పోలవరం ప్రాజెక్టు విషయంలో వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుని నిధులు విడుదల చేయాలని ప్రధానమంత్రి మోదీని ఏపీ సీఎం చంద్రబాబు కోరినట్లుగా తెలుస్తోంది. ప్రధానితో ఆయన సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా రాష్ట్రానికి రుణ పరిమితి పెంచడంతో పాటు రాజధానికి ఇప్పిస్తామన్న పదిహేను వేల కోట్ల నిధుల గురించి.. ఇతర గ్రాంట్ల గురించి చర్చించినట్లుగా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి హయాంలో చేసిన అప్పులను రీషెడ్యూల్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రధానంగా కోరుతోంది. ఈ అంశంపైనా ప్రధాని మోదీకి నివేదిక ఇచ్చినట్లుగా చెబుతున్నారు.



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలతోపాటుగా ప్రధాని మోదీని కలిశారు చంద్రబాబు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం 6లో ▶

## ఫ్యూచర్ సిటీ ప్రణాళికపై రేవంత్ సమీక్ష

### - ఫోర్త్ సిటీకి మెట్రో రైలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలకు ధీటుగా మరో కొత్త నగరాన్ని నిర్మిస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తి చేస్తామని కూడా చెప్పారు. అక్కడ కంపెనీలకు హబ్‌గా తీర్చిదిద్దుతామని ఇప్పటికే వెల్లడించారు. ఈ క్రమంలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరం నుంచి ఆ ఫోర్త్ సిటీకి రవాణా సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది. దీని గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీకి రహదారి, మెట్రో రైలు మార్గాన్ని నిర్మించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి ఫ్యూచర్ సిటీకి రహదారి అనుసంధానంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రూట్‌మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు - ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు 6లో ▶

## దసరా నుంచే స్కిల్ యూనివర్సిటీ

### - 6 కోర్సులకు అడ్మిషన్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో రూపుదిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఈ ఏడాది దసరా నుంచే మొదలు కానున్నట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. శనివారం సెక్రటేరియట్‌లో స్కిల్ యూనివర్సిటీ గురించి ఉన్నతాధికారులతో సీఎస్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, వర్సిటీ విధి విధానాల ఖరారు, కోర్సుల ప్రారంభం సహా పలు అంశాలపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ఈ స్కిల్ వర్సిటీకి మహీంద్రా గ్రూపు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రను ఛైర్మన్‌గా నియమించినట్లు తెలిపారు. అంతేకాకుండా శ్రీనివాస సి రాజును కో ఛైర్మన్‌గా నియమించామని పేర్కొన్నారు. అయితే ఈ స్కిల్ వర్సిటీలో మొత్తం 20 కోర్సులు ప్రారంభించాలని భావించామని ఈసారి 6 కోర్సులను ప్రారంభిస్తామని సీఎస్ వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల వద్ద కేటాయించిన 57 ఎకరాల స్థలంలో ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినట్లు సీఎస్ తెలిపారు. అయితే ఈ స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం పూర్తి కావడానికి సమయం పడుతుందని అయితే ఆ వర్సిటీ నిర్మాణ పనులు ముగిసేంతవరకు తాత్కాలిక భవనంలో తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ఇందుకు గాను ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా గానీ న్యాక్ లేదా నిథమ్‌లో స్కిల్ యూనివర్సిటీని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140 కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నట్లు వివరించారు. అయితే ఈ స్కిల్ వర్సిటీలో దాదాపు 20 కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించగా తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలోనూ సర్టిఫికెట్ కోర్సులు, డిప్లొమా కోర్సులను ప్రారంభించనున్నట్లు 6లో ▶

## ట్రెయినీ డాక్టర్ హత్యాచారం కేసులో ఊహించని ట్విస్ట్

### - పోలీసుల వెర్షన్ ఇదీ



**కోల్‌కత్తా (ప్రశ్న న్యూస్)** పశ్చిమబెంగాల్ లోని కోల్‌కతాలో ట్రెయినీ డాక్టర్ పై జరిగిన హత్యాచారం ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసన, ఆందోళన కొనసాగుతోంది. తమకు ప్రభుత్వాలు, పోలీసులు రక్షణ కల్పించాలని, దాంతోపాటు దారుణ హత్యకు గురైన డాక్టర్ కేసులో నిందితుడ్ని ఉరి తీయాలని వైద్యులు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది ఆందోళన కొనసాగిస్తున్నారు. 31 ఏళ్ల డాక్టర్ మెడ విరిచేశాడని, శరీరంలో పలుచోట్ల ఎముకలు విరిగేలా దాడి చేసి, ఆపై అఘాయిత్యం జరిగిందని, ఆమె శరీరంలో 150 గ్రాముల స్పెర్మ్ ఉందని ప్రచారం జరిగింది. అంటే ఆమెపై జరిగింది అత్యాచారం కాదని, సామూహిక అత్యాచారం అని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. జూనియర్ డాక్టర్ పై ఘటనలో ప్రచారం అవుతున్న విషయాలపై పోలీసులు 6లో ▶

## జగన్ ప్రయోగాలు రివర్స్

### - రిజిస్ట్రేషన్లు ఏమోకాని పరువు మాత్రం పోయింది



**అమరావతి (ప్రశ్న న్యూస్)** గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రయోగాత్మకంగా సచివాలయాల్లో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామ సచివాలయాలు ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని అప్పటి వైసీపీ ప్రభుత్వం కొత్త ప్రయోగాలు చేపట్టింది. సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో కాకుండా గ్రామ సచివాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరగడానికి అన్ని ఏర్పాట్లు చేశామని, ఇక ప్రజల కష్టాలు పూర్తిగా తీరిపోతాయని అప్పట్లో వైయస్ జగన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చెప్పింది. గ్రామ సచివాలయాల్లో రెండున్నర ఏళ్ల క్రితం ఆస్తుల రిజిస్ట్రేషన్లు మొదలుపెట్టారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సరైన శిక్షణ ఇవ్వకుండా, సచివాలయాల్లో అరకొర సదుపాయాలు కల్పించి గ్రామ సచివాలయంలో ఈ కార్యక్రమం ప్రారంభించారు. అయితే అప్పట్లో వైయస్ జగన్ చేపట్టిన ప్రయోగాలకి గ్రామ సచివాలయంలోని ఉద్యోగులపై ఒత్తిడి తప్పా ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రయోగం ఎలాంటి ఫలితం ఇవ్వలేదు.గత రెండున్నర ఏళ్ల కాలంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కేవలం 110 ఆస్తుల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయి రీ సర్వేలో తర్వాత 67 సచివాలయంలో మాత్రమే ఆస్తుల రిజిస్ట్రేషన్ సేవలు అమలు చేశారు. అయితే అనేక సమస్యలతో సచివాలయం ఉద్యోగులు మాత్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అతి కష్టం మీద పలు గ్రామ సచివాలయాల్లో కొన్ని రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్న సాఫ్ట్ వేర్ కు బదులుగా వైయస్ జగన్ ప్రభుత్వంలో కొత్త సాఫ్ట్ వేర్ ఉయోగించారు.కొత్త సాఫ్ట్ వేర్ సర్వర్ లో సాంకేతిక సమస్యలు తలఎత్తడంతో సరైన సమయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్లు చెయ్యలేక అక్కడి ఉద్యోగులు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజు లేఖర్లతో సంబంధం లేకుండా రిజిస్ట్రేషన్లు చేస్తామని అప్పట్లో వైయస్ జగన్ 6లో ▶

## ఆ ప్రాంతాలకు మహార్ధశ

### - ఔటర్ లోపల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

- హైదరాబాద్ జల మండలి కీలక నిర్ణయం
- ఔటర్ రింగు రోడ్డు లోపల పక్కాగా
- 4,600 కి.మీ మేర నిర్మాణం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగర అభివృద్ధిపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ప్రపంచ నగరాలకు ధీటుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇప్పుడున్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలతో పాటుగా ఫ్యూచర్ సిటీగా ఫోర్త్ సిటీని నిర్మించేందుకు ప్లాన్ చేస్తుంది. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లో 6లో ▶

# బీజేపీలో చేరతానని మోదీకి రేవంత్ చెప్పారు

## - తెలంగాణ సీఎంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తరువాతి స్టెప్ బీజేపీలో చేరడమేనంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన టీంతో కలిసి రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అంటే తనకు ఎందుకు భయమో రేవంత్ రెడ్డి ఇటీవల అందుకు కారణాలు చెప్పాడంటూ మరో బాంబు పేల్చారు కేటీఆర్.

### బీజేపీలో మొదలై.. కాషాయంతోనే ముగింపు

'తన రాజకీయం పుట్టింది బీజేపీలో చివరికి తన రాజకీయ ప్రస్థానం ముగిసేది బీజేపీలోనే అని ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రి అమిత్ షాలకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాషాయ జెండా కప్పుకుని ఏబీవీపీలో రేవంత్ ప్రస్థానం మొదలైందని, చివరికి బీజేపీలో చేరి కాషాయ జెండా కప్పుకుని చనిపోతానని ప్రధాని మోదీతో రేవంత్ రెడ్డి చెప్పింది నిజమా.? కాదా ! అని' కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఈ మాటల్ని ఇటీవల తన సన్నిహితుల వద్ద బయటపెట్టారని కేటీఆర్ అన్నారు. రేవంత్ త్వరలోనే తన టీంతో కలిసి వెళ్లి బీజేపీలో చేరడం ఖాయమని పునరుద్ఘాటించారు. ఈ విషయంపై తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థుల్లా నటిస్తూ, ఢిల్లీకి వెళ్తే స్నేహితుల్లా ఉంటారని కాంగ్రెస్ నేతలు పలుమార్లు ఆరోపించారు. బీజేపీకి బీ టీమ్ ఎవరు అనే దానిపై కొన్నేళ్లుగా తెలంగాణలో హాట్ టాపిక్ అవుతోంది. బీజేపీకి బీ టీమ్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు పదే పదే వ్యాఖ్యానించారు. అయితే బీఆర్ఎస్ పార్టీనే బీజేపీకి బీ టీమ్ అని రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఎన్నికలు ముగిసి ప్రభుత్వం మారినా బీ టీమ్ గొడవ కొనసాగుతోంది. రైతు రుణమాఫీ చేశామని చెప్పి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు రైతుల్ని నట్టేట ముంచుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఫైర్ అవుతున్నారు. దీనిపై చర్చకు ఎక్కడైనా తాము సిద్ధమేనని రేవంత్ కు సవాల్ సైతం విసిరారు. ఎన్నికల తరువాత కొత్త వివాదం ఏంటంటే సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో చేరతారని బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తుగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రం ఏం సాయం చేయకపోయినా మోదీని బడే భాయ్ అని రేవంత్ పిలవడానికి కారణం అదేనంటూ విమర్శిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ లోనూ రాష్ట్రానికి నిధులు తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్, హరీష్ రావు విమర్శించారు. అదే బీఆర్ఎస్ కనుక అధికారంలో ఉండి ఉంటే, రాష్ట్రానికి నిధులు తెచ్చేదన్నారు. కేంద్రంతో పోరాడటం కాదు, కలిసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని



కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. త్వరలో రేవంత్ రెడ్డి తన టీంతో కలిసి వెళ్లి కాషాయ పార్టీలో చేరడం కన్ఫామ్ అని, కాంగ్రెస్ పెద్దలు ఆలోచించుకోవాలని సూచిస్తున్నారు.

# ఈ కష్టం పగవాడికి కూడా రావొద్దు

## - భార్య టార్చర్ భరించలేక ఇంటి నుంచి పారిపోయిన టెక్కీ - ఆగస్టు 4న బెంగళూరులో మిస్సింగ్ కేసు నమోదుచేసిన పోలీసులు
## - గుర్తుపట్టకుండా తిరుపతికి వెళ్లి గుడ్డుకొట్టించుకున్న యువకుడు

**బెంగళూరు (ప్రశ్న న్యూస్)** భార్య వేధింపులకు తాళలేక ఇళ్లు వదిలి పారిపోయాడు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఈ ఘటన దేశ ఐటీ రాజధాని బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది. భర్త కనిపించకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదుచేసిన పోలీసులు అతడు నొయిడాలో ఉన్నట్టు గుర్తించారు. నచ్చజెప్పి అతడ్ని బెంగళూరుకు తీసుకురాగా భార్య నన్ను చిత్రహింసలకు గురిచేస్తోందని వాపోయాడు. అంతేకాదు, జైలుకి వెళ్లమన్నా వెళ్తా కానీ ఆమెతో జీవితం పంచుకోలేనని తెగేసి చెప్పాడు. వివరాల్లోకి వెళ్తే ఉత్తర బెంగళూరులో భార్యతో కలిసి నివాసం ఉంటోన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విపిన్ గుప్తా ఆగస్టు 4 నుంచి కనిపించకుండా పోయాడు. ఏటీఎంకి వెళ్లి నగదు తీసుకొస్తానని చెప్పి బయటకొచ్చిన అతడు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతడి భార్య పోలీసులకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్తను ఎవరో అపహరించి ఉంటారని అనుమానం వ్యక్తం చేసింది. ఆమె సోషల్ మీడియాలో వీడియోలు, ఫొటోలు షేర్ చేసి భర్త కనిపించడం లేదని, సాయం చేయాలని కోరింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి అతడి కోసం గాలించారు. ఫోన్ స్విఛాఫ్ చేయడంతో ఎక్కడున్నాడో తెలియరాలేదు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌ల వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. చివరకు నోయిడాలో ఆ యువకుడు ఓ సిమ్ కార్డు కొన్నట్టు గుర్తించి, దాని ఆధారంగా ట్రేస్ చేశారు. నొయిడాలోని మాల్‌లో సినిమా చూసి బయటకు వస్తుండగా అతడ్ని గుర్తించిన కర్ణాటక పోలీసులు చుట్టుముట్టారు. ఇంటికి రావడానికి అతడు





నిరాకరించాడు. చాలా సేపు బతిమాలాడిన తర్వాత ఒప్పుకున్నాడు. అయితే భార్య తనను పదేపదే వేధిస్తోందని వాపోయాడు. ఆమెతో తనకు మూడేళ్ల కిందట పరిచయం అయ్యిందని, తాను ఆమెకి రెండో భర్తనని తెలిపాడు. అప్పటికే మొదటి భర్త నుంచి విడాకులు తీసుకున్న ఆమెకు 12 ఏళ్ల కూతురు ఉందని చెప్పాడు. అయినా, పెళ్లికి అంగీకరించానని, మాకు 8 నెలల కుమార్తె ఉందని వివరించాడు తనకు కనీసం స్వేచ్ఛనివ్వడం లేదని, ప్రతి చిన్న దానికీ నోరు చేస్తోందని అన్నారు. ఆమె చెప్పిన డ్రెస్ వేసుకోవాలని, కనీసం టీ తాగడానికి కూడా బయటకు వెళ్లలేకపోతున్నానని కన్నీటిపర్యంతమయ్యాడు. ఇక, ఆగస్టు 4న ఇంటి నుంచి వచ్చేసిన తర్వాత ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు గెటప్ మార్చాడు. బెంగళూరు నుంచి నేరుగా బస్సులో తిరుపతికి వెళ్లి గుండుకొట్టించుకుని అటు నుంచి అటు రైలెక్కి భువనేశ్వర్ వెళ్లాడు. అక్కడ ఒక్క రోజు ఉండి ఢిల్లీ, నొయిడాకు వెళ్లిపోయాడు. అతడ్ని నొయిడా నుంచి తీసుకురావడానికి పోలీసుల తల ప్రాణం తోకలోకి వచ్చింది.

# రుణమాఫీ కానివారికి రేవంత్ సర్కారు గుడ్‌న్యూస్

## - రూ.2 లక్షలకు పైగా రుణాలు తీసుకున్నారా.? - అటువంటి రైతులకు గుడ్‌న్యూస్ - మంత్రి తుమ్మల కీలక ప్రకటన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రూ.2 లక్షల లోపు రైతు రుణాలన్నీ మాఫీ చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 22,37,848 (22 లక్షల 37 వేల 8 వందల 48) రైతుల ఖాతాలకు రూ.17933.19 (17 వేల 9 వందల 33) కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సగం మంది రైతులకు రుణమాఫీ చేయలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్న వేళ మంత్రి తుమ్మల రైతు రుణమాఫీపై కీలక ప్రకటన చేశారు. అర్హులైన అన్నదాతలకు ఏదైనా కారణంతో రూ.2 లక్షలలోపు ఉన్న రుణాలు మాఫీ అవ్వకపోతే ఆందోళన చెందవద్దన్నారు. ఆ రైతుల బ్యాంకు ఖాతా, ఇతర వివరాలు సేకరించి, పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### మొదటి పంటలోపే రైతు రుణాలు మాఫీ

'అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మొదటి పంటకాలంలోపే 26,140.13 కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు పెట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన రైతుబంధు బకాయిలు, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీలతో పాటు ఆయిల్ పాం రైతులు, పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ బకాయిలు, కంపెనీలకు పెట్టిన బకాయిలు మేం చెల్లించాం. మాది చేతల ప్రభుత్వం, దిగజారుడు రాజకీయాలు చేయం. రాష్ట్రంలోని 35 బ్యాంకులకు సంబంధించిన 3292 బ్రాంచులు, 909 పాక్స్ ల నుంచి 12 డిసెంబర్ 2018 నుంచి 09 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న పంటరుణాల వివరాలు సేకరించాం. పాస్ బుక్ ఉన్నప్పటికీ రైతు రుణాలు పొందని ఖాతాల సంఖ్య 42 లక్షలు (ఆధార్ కార్డ్ నంబరు తప్పుగా రికార్డైన ఖాతాలు, రుణాల్లో అసలు కన్నా వడ్డీ ఎక్కువ ఉన్న బ్యాంక్ ఖాతాలు తప్ప అన్నీ వివరాలు సరిగ్గా ఉన్నవి).

### మూడు దశల్లో మొత్తం రుణమాఫీ చేశాం: తుమ్మల

అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీ 2024 పథకం విధివిధానాలు, మార్గదర్శకాలతో మొదటి పంట కాలంలోనే ప్రభుత్వం జీవో నెం.567 ఉత్తర్వులు విడుదల చేసాం. జీవో వెలువడిన 3 రోజులకే జులై 18, 2024 నాడు, లక్షలోపు రుణాలున్న ఖాతాదారులు 11,50,193 (11 లక్షల 50 వేల నూట 93) మందికి రూ.6098.93 (6 వేల తొంబై 8) కోట్లు విడుదల చేశాం. రెండవ విడతలో లక్ష నుంచి రూ.1.5 లక్షల వరకు లోన్స్ ఉన్న 6,40,823 (6 లక్షల 40 వేల 8 వందల 23) మంది రైతులకు రూ. 6190.01 (6 వేల నూట తొంబై) కోట్లు విడుదల చేశాం. తాజాగా ఆగస్టు 15, 2024న మూడవ విడుతలో 2 లక్షలలోపు రుణాలు 4,46,832 (4 లక్షల 46 వేల 8 వందల 32) మంది రైతుల ఖాతాలలో 5644.24 (5 వేల 6 వందల 44) కోట్ల నిధులు విడుదల చేశాం. మూడు విడతలలో కలిపి మొత్తం 22,37,848 (22 లక్షల 37 వేల 8 వందల 48) మంది రైతుల ఖాతాలకు రూ.17933.19 (17 వేల 9 వందల 33) కోట్ల నిధులు విడుదల చేశాం. హామీ మేరకు ఆగస్టు 15 లోగా 2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేశాం.



రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదు అని పదేపదే చెప్పాం. కేవలం కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డును పరిగణలోనికి తీసుకున్నాం. ' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు రుణమాఫీ చేయడంపై క్లారిటీ ఇచ్చారు

# వైద్య సిబ్బందికి తగిన రక్షణ ఇవ్వండి

**హైదరాబాద్ :** కోల్‌కత్తాలో ట్రెయినీ డాక్టర్ పై అత్యాచారం, ఆపై హత్య చేసిన ఘటనపై దేశవ్యాప్తంగా డాక్టర్లు, నర్సులు ఆందోళన చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా 24 గంటలపాటు వైద్య సేవలు నిలిపివేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఎమర్జెన్సీ వైద్య సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయి. కోల్‌కత్తా డాక్టర్ హత్యాచార ఘటనపై డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది చేపట్టిన ఆందోళన, నిరసనకు తెలంగాణ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంఘీభావం తెలిపారు. కులం, మతం, ప్రాంతం అంటూ ఏదీ పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్ పై ఇంతటి దారుణానికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. 'కోల్‌కత్తా ట్రెయినీ డాక్టర్ కేసును సీబీఐ అధికారులు వేగవంతం చేయాలి. అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి ఆ నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల ప్రిన్సిపల్స్, ఆస్పత్రుల సూపరినీటెనీడెంట్లు డాక్టర్లు నర్సింగ్ ఆఫీసర్ల, వైద్య సిబ్బంది కి భద్రత కల్పించాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలను అందిస్తున్న డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది భద్రతపై వైద్యశాఖ ఉన్నతాధికారులతో చర్చించా. ఇలాంటి ఘటనలు జరగకుండా డాక్టర్లు, వైద్య సిబ్బంది భద్రతపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా. డాక్టర్లు, నర్సులపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అన్నారు. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల: పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కత్తాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో 31 ఏళ్ల పీజీ విద్యార్థిని హత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ దారుణ ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు, వైద్య విద్యార్థులు సూరారం చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు .బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు మాట్లాడుతూ... మన దేశంలో వైద్యున్ని ఒక దైవం గా భావిస్తారు, కరోనా వ్యాప్తి లాంటి కఠిన సమయాల్లోనూ నిస్వార్థంగా తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా సేవలు అందిస్తున్నాం. కరోనా సమయంలో నెలలపాటు ఇంటికి వెళ్లని డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు. కుటుంబాన్ని దూరం పెట్టి మరీ ఎందరి ప్రాణాలు కాపాడారో అంతా చూశారు. కానీ అంత మంచి హోదాలో ఉండి, ప్రాణాలు కాపాడుతున్న తమపై ఇలాంటి ఘటనలు జరగడం దారుణం అన్నారు.

# కన్నాల పాఠశాల ను సందర్శించిన జిల్లా విద్యాధికారి. మాధవి





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం కన్నాల పాఠశాల ను పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠ శాలలో నిర్వహిస్తున్న పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న ఆమె



మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం తల్లితండ్రులు తప్పకుండా సమావేశంలో పాల్గొని పిల్లల గురించి వివరాలు తెలుసుకొని చర్చించాలని అన్నారు. ముఖ్యంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణ తో,సరైన ప్రణాళికతో, రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ,100 శాతం ఉత్తర్ణత సాధించి జిల్లా కు మంచిపేరు తేవాలని సూచించారు. పరిశుభ్రత పాటించాలి,మొక్కలు నాటి కాపాడాలి, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి అని, ఆరోగ్య పరిరక్షణలో తల్లి తండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోషకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కాను గంటి శ్రీనివాస్,రాజు, రాధిక, సావిత్రి ,శ్రీలత, సంపత్, మధు, రాధ, లతో పాటు అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల చైర్మన్ బి రమా. పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కోదండ రాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసినందుకు హర్షం.



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉద్యమకారుడు పొలిటికల్ జేఏసీ చైర్మన్ తెలంగాణ ఉద్యమం ముందుండి నడిపిన వ్యక్తి కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మంథని పట్టణానికి చెందిన లాయర్ రగోతం రెడ్డి, రాజిరెడ్డి,వేల్పుల గట్టయ్య, విజయ్ కుమార్ , జాడి జంపయ్య, కాజీపేట సాంబయ్య, జిమ్మిడి కొండయ్య, ముష్కే ఈశ్వర్ క్క అక్క పాక లక్ష్మి బెజ్జంకి దిగంబర్, గోటికారి కిషన్, హర్షం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు ఆయనను నానా రకాలుగా ఇబ్బందులు పెట్టి అక్రమంగా కోదండరామింట్లో చొరబడి తలుపులు పగలగొట్టి అనేక చిత్రహింసలకు గురిచేసి ఎలాంటి పదవులు ఇవ్వకుండా వారిని ఎన్నో అవమానాలకు గురి చేసినారు. ఆయన కూడా భయపడకుండా బెదరకుండా నిలబడి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి కోదండరాం ఇప్పుడున్న గవర్నమెంట్ ఆయనను గుర్తించి ఎమ్మెల్సీగా చేసినందుకు నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇచ్చినందుకు ఎమ్మెల్సీగా చేసినందుకు నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లభించిందని తెలంగాణ సమాజంతో పాటు మంథనిలో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమ సమయంలో మంథని కి వచ్చి కూడా ఒక మీటింగ్లో పాల్గొనడం జరిగింది ఈ ప్రాంతంలో కూడా ఆయనతో చాలామందికి పరిచయాలు ఉన్నాయి ఆయనను గుర్తించి ఎమ్మెల్సీగా పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు

# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం పావని శ్రీలత శిష్య బృందం ఆనందనర్తన,మీనాక్షి పంచరత్న, ఆలోకయే అంశాలను సమన్వి,చైత్ర,కీర్తి ,శ్రీయ వర్ధిని,పూర్వి,సుధీక్ష,షాలిని,అలేఖ్య, తనుశ్రీ, హరితలు కుచిపూడి నృత్య ప్రదర్శ ఎంతగానో అలరించాయి. మహంకాళి సూర్యనారాయణ శర్మ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వాతపై గణపతి, భామాకలాపం, ఒకపరి కొకపరి, మాధవ కేశవ,మహిషాసుర మర్ధిని,గోవిందా గోవిందా,కృష్ణం కలయసఖి,మానస సంచారధారి,శివ స్తుతి అంశాలను లిఖిత, గీతికా,వర్షిత,భవ్య,శ్రీయ,కీర్తన మొదలైన వారు ప్రదర్శించి చూపరులను ఎంతగానో మెప్పించారు.

# బోనాలు రెస్టారెంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "బోనాలు" రెస్టారెంట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ దైనిందిన జీవితంలో భాగంగా వారంలో ఒకసారైనా కుటుంబంతో కలిసి రెస్టారెంట్ కు వస్తారని, వారిని దృష్టిలో ఉంచుకొని మెరుగైన సేవలను కల్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు కోటేష్ యాదవ్, జ్యోతి బాబు, సుబ్బరాజు, కృష్ణ రెడ్డి, బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో

# శేరి సతీష్ రెడ్డి భేటీ



**కూకట్ పల్లి, (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి ఇంచార్జ్ పట్నం మహేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఇకపై అధికారిక కార్యక్రమాలు ఏమి జరిగినా ఇన్చార్జి మంత్రి మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నట్లు మహేందర్ రెడ్డి తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**పటాన్‌చెరు (ప్రశ్నన్యూస్)** జిన్నారం మండల పరిధిలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ ఛైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాములవారిని దర్శనం చేసుకుని

## ఎమ్మెల్యే నాయకుల మొక్కలు చెల్లించారు

**– జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యార్థులు కలిసి భోజనం చేశారు**



**పోలవరం (ప్రశ్న న్యూస్)** ఏలూరు జిల్లాజీలుగుమిల్లి మండలంకామయ్యపాలెం పంచాయతీ లో కొలువై ఉన్న కోదండ రామాలయంను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించి శ్రీ రాములవారిని దర్శనం చేసుకొని జనసేన నాయకుల మొక్కును చెల్లించారు తరువాత కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో విద్యఆరోగ్యంఆహారం గురించి నేరుగా వారితో సంభాశించారు తధానంతరం ప్రాంగణంలో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ జంగారెడ్డిగూడెం వారిచే నిర్వహిస్తున్నటువంటి ఉచిత రక్తదాన శిబిరలను పరిశీలించిబీపీ టెస్ట్ చేయించుకున్నారు, శిబిరానికి వచ్చిన ప్రజాలను పరామర్శించి ఇంతటి గొప్ప కార్యానికి నిర్వాహస్తున్నాటివంటి మమత హాస్పిటల్ యాజమాన్యం కు కృత్షతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి మండలప్రెసిడెంట్ పసుపులేటి రాము టౌన్ ప్రెసిడెంట్ మధు కొయ్యలగూడెం ప్రెసిడెంట్ తోట రవిటౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శ్రీను జనసేన కామయ్యపాలెం అధ్యక్షులు బందారు అనిల్ టీడీపీ ఎంపీటీసీ నాలి శ్రీను ప్రెసిడెంట్ చీమకుర్తి శ్రీను అంకంపాలెం జనసేన ప్రెసిడెంట్ వేమా కృష్ణ ఎన్ డి ఏకూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రవేట్ వైద్యులు,వైద్య కళాశాల విద్యార్థుల ర్యాలీ




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా కేంద్రం లో ప్రవేట్ వైద్యుల, వైద్య కళాశాల విద్యార్థులు ర్యాలీ, ప్రవేట్ ఆసుపత్రుల్లో ఓపి సేవలు నిలిపివేసిన వైద్యులు,కోల్ కత గ్రాడ్యుయేట్ డాక్టర్ అత్యాచారానికి నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రం లో అన్ని ప్రైవేట్ ఆస్పత్రులలో ఓపి సేవలను నిలిపివేసిన డాక్టర్లు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ,కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపిన వైద్యులు,హత్యాచారం దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్.

## సంస్కృతాంధ్ర కళాశాలను సందర్శించిన ప్రభుత్వ విప్



**ధర్మపురి(ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో పునః ప్రారంభించిన సంస్కృతాంధ్ర కలశాలను లక్ష్మణ్ కుమార్, పంచాయితీ రాజ్,మున్సిపల్,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సంధర్భంగా కలశాల విద్యార్థి తరగతి గదులు, బాత్రూమ్స్,ఉపాధ్యాయుల గదులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి,అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ,ఇటీవల పునః ప్రారంభించిన సంస్కృతాంధ్ర కలశాలను అధికారులు,మండల నాయకులతో సందర్శించడం జరిగిందని,విధ్యార్థులకు సంబంధించి మౌలిక వసతుల కల్పన విషయంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,కలశాల భవనానికి సంబంధించి మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,ఇట్టి కలశాల పునః ప్రారంభించడంతో సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ మరొక్క సారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ కతా అత్యాచార,హత్య

# ఘటన బాధాకరం

**– దోషులను త్వరగా పట్టుకోని శిక్షించాలి**

**– ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** కోల్ కతాలో ఇటీవల జరిగిన పీజీ వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన ను తీవ్రంగా నిరసిస్తూ శనివారం రాష్ట్రం లోని అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపి సేవలను నిలిపి వేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర విభాగం పిలుపు మేరకు జగిత్యాల ఐఎంఎ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వైద్యుల, మెడికల్ రిప్రజెంటేటివ్స్ వారి ఆధ్వర్యం లో నిరసనకు ఎమ్మెల్యే సంజయ్ మద్దతు ప్రకటించి, సంఘీభావం తెలిపారు. అనంతరం వైద్యుల తో కలిసి ర్యాలి లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోల్ కతా లో జరిగిన ఘటన చాలా బాధాకమని, కోల్ కత్తా ప్రభుత్వం చట్ట బద్ధంగా అన్ని రకాల చర్యలు తీసుకొని పీజీ విద్యార్థి అత్యాచారం హత్య దోషులను పట్టుకొని, శిక్ష విధించాలి.ఐఎంఎ పక్షాన మహిళలు, వైద్యుల పై ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నాం.మెడికల్ కాలేజి సెమినార్ హాల్ లో ఈ ఘటన జరగడం దారుణం,రాష్ట్రం లో అత్యవసర విభాగ సేవలు కొనసాగుతాయి,ప్రజలకు సేవ చేసే వైద్యులపై ఇలాంటి ఘటనలు బాధాకరం.తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాష్ట్రం లో వైద్యుల రక్షణకు తన వంతుగా కృషి చేస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఎం ఎ అధ్యక్షులు డా.తాటి పాముల సురేష్, ప్రధాన కార్యదర్శి డా.అజయ్, వైద్యులు, జగిత్యాల డెంటల్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి మండల కేంద్రంలో వైద్యులు నిరసన



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో వైద్యులు నిరసన కలకత్తా మెడికల్ కాలేజీలో మహిళా పీజీ వైద్యురాలి పై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా నల్ల బ్యాడ్జిల తో ధర్పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్లు,వైద్య సిబ్బంది నిరసనగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్.సుశాంత్, డాక్టర్.మౌనిక, నర్సింగ్ ఆఫీసర్ శాంతమ్మ, రమేష్, మమత వైద్య సిబ్బంది వసంత, జయ లక్ష్మి,మురళి,వాజిద్,సంతోష్,నరేందర్,మల్లేష్, లత, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాల్లతో జాగ్రత్త



**ఇందల్వాయి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరగాల్లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్టు సిఐ మల్లేష్ తెలిపారు. ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరస్తుని అరెస్టు చేసి ఇందల్వాయి మండలం స్టేషన్ తండాకి చెందిన భాగవత ఉపేంద్ర స్టేషన్ తండాకు చెందిన టీగుట్ల మనోజ్ కుమార్ శ్రీరాంపూర్ గ్రామం మంచిర్యాల అతను ఫోన్ చేసి మీ పేరు మీద బ్యాంకులో గోల్డ్ లోన్ ఉంది అట్టి గోల్డ్ లోన్ క్లియర్ చేయకపోతే మీ గోల్డ్ మొత్తం సీజ్ చేస్తాం అని భావితుడిని నమ్మించి 25 వేల రూపాయలు ఫోన్ పే లో ట్రాన్స్ఫర్ చేయించుకుని మోసం చేశాడని బాధితులు ఇందల్వాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ మల్లేష్ ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా జరిగినది జరిగిందని సిఐ మల్లేష్ మీడియా సమావేశంలో తెలిపారు. ప్రజలకు పోలీసుల విన్నపం ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మేము బ్యాంకు నుండి వహిస్తున్నామని చెప్పి మీ ఓటీపీ నంబర్ అడుగుతారు, ఎటువంటి సైబర్ నేరాలు జరిగిన 1930 కి కాల్ చేసి చెప్పాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లేష్ ఎస్ఐ మనోజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా రిపోర్టర్ ఉద్యోగం ఫర్ సేల్ లక్షరూపాయలు మాత్రమే

**– ఉద్యోగాల పేరుతో దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నావా.?**

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** సదరు వ్యక్తి పైకి నీతులు చెబుతూ పెద్దమనిషిగా బిల్డప్ ఇస్తూ ఓ ఛానల్ ఎండిగా వచ్చి రావడంతోటే కొందరు ఉద్యోగాలు ఊడబీకి తన శాడిజం చూపించాడు. ఎథిక్స ఎండు చాపలు అంటూ కాకమ్మ కబుర్లు చెబుతాడు. టీవీల్లో కొచ్చి సభ్య సమాజాన్ని ఉద్ధరించాలంటూ ఉక దంపుడు ఉపన్యాసం చెప్తాడు ఎక్కడికి వెళ్ళినా ఆయా ఛానల్ లో పనిచేసే ఉద్యోగుల మీదే అతని కన్ను ఎందుకు చేస్తాడో తెలియదు చిన్న పెద్ద లేకుండా రేపటి నుంచి రావొద్దు అంటూ ఉద్యోగాలు ఊడ పీకుతాడు.

మేనేజ్మెంట్ తో శాలరీ నేను ఇస్తాను చానల్లో గొప్పగా నడుపుతాను అంటూ జిల్లా రిపోర్టర్ ఉద్యోగాన్ని అమ్మకానికి పెట్టాడు ఒక్కో జిల్లా రిపోర్టర్ 50000 నుంచి లక్ష రూపాయలు కట్టాలి మరి ఈ డబ్బులు వసూలు ను ఏమంటారు సార్ ఎవరిని ఉద్ధరించడానికి డబ్బులు వసూలు చేస్తున్నారో ఈ విషయాన్ని కూడా చెప్తే బాగుంటుందేమో సోషల్ మీడియా యాక్టివ్ గా ఉంది ఫోన్ రికార్డు అవుతున్నాయి మీరు చేసే ప్రతి పని అందరికీ తెలిసిపోతుంది. మీరు మాత్రం ఎవరికీ తెలియకుండా అన్ని గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నానంటూ తెగ సంబరపడి పోతున్నావ్ ఇప్పటికైనా మారు నీ వయసు తగ్గ పనులు చేయి ఉద్యోగస్తుల జీవితాలతో ఆడుకోకు డబ్బులు వసూళ్లు మానుకో నీకు ఎవరు పెట్టుబడి పెడతాను అంటున్నారు వాళ్లు కూడా తలదించుకునే స్థాయిలో పాపం పండే రోజు చాలా దగ్గరలో ఉంది ఫోన్లు పనిచేస్తున్నాయి ఫోన్లో రికార్డులు పనిచేస్తున్నాయి కొన్ని కెమెరాలు పనిచేస్తున్నాయి అన్ని ఒకేసారి ప్రపంచానికి నీ చీకటికొనాన్నిన్నీ చూపించడానికి ముందుకు వస్తాయి సో బి కేర్ ఫుల్. ఇలాంటి వారిపట్ల జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని డబ్బే లక్ష్యంగా కొంతమంది ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వారిని జర్నలిస్ట్ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తోంది.

## ధర్పల్లి మండల కేంద్రంలో స్వచ్ఛందంగా బంద్




**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బంద్ ప్రశాంతం బంగ్లాదేశ్ లో హిందువులపై మారణకాండ, మందిరాల ధ్వంసం మహిళలపై అత్యాచారాలు చేస్తూ చంపుతున్నటువంటి దుర్మార్గులను హెచ్చరిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంధు పాటించారు. హిందూ సంఘాల పిలుపుమేరకు ధర్పల్లి వ్యాపారులు దుకాణ యజమానులు, రైతులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు హిందువులకు మద్దతుగా బంద్ చేయడం జరిగింది. వారందరికీ హిందూ సంఘాల తరపున హృదయపూర్వక వందనాలు హిందువుల ఐక్యత వర్ధిల్లాలి జైశ్రీరామ్. ఇకనుంచి హిందువులపై ఎలాంటి దాడులు జరిగినా సహించేది లేదంటూ మేమంతా హిందువులం హిందూ బంధువులం కచ్చితంగా ఒకరికి ఆపద వస్తే ఒకరు నిలబడి సమస్యలు తీర్చుకుంటాం దాడులు చేస్తే ఊరుకోం అంటూ బందు పాటించారు. మా ఐక్యత ఉంది అని నిరూపించడానికిఎవరి ఒత్తిడిలేకుండా హిందు సంఘాల పిలుపుమేరకు ధర్పల్లి బంద్ పాటించారు.

## జబర్దస్త్ షో నీ తలపిస్తున్న

# అధికార ప్రతిపక్ష నాయకులు

**– విజయ్ కుమార్ నారమళ్ళ సీనియర్ జర్నలిస్ట్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష నాయకుల మాటలు వింటూ ఉంటే, జబర్దస్త్ షోని తలపిస్తున్నట్టుగా ఉందని సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ నారమళ్ళ అన్నారు, ఈ నాయకుల అవాస్తవ మాటలు వింటున్న జనం నవ్వుకుంటున్నారని ,ఒక రాష్ట్ర పదవిలో ఉండి ఏది నిజమో ఏది అబద్ధమో తెలుసుకోకుండా మాట్లాడుతున్న ఈ నాయకులని ఏమనాలి, మిమ్మల్ని మేమేనా ఎన్నుకున్నది అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు, మాజీ బీజేపీ అధ్యక్షులు అయితే ఏకంగా కెసిఆర్ కి ఏఐసీసీ పదవి అని, కవితకి రాజ్యసభ ఇస్తారని, కాంగ్రెస్ లోనే టిఆర్ఎస్ విలీనం అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు ఇలా ఉంటే, స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ,కేసీఆర్ కి గవర్నర్ పదవి ఇస్తారని కేటీఆర్ కి కేంద్ర మంత్రి పదవి ,హరీష్ రావు కి ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తారని టిఆర్ఎస్ బిజెపిలో విలీనం ఖాయమని ఢిల్లీలో మీడియా చిట్ చాట్ లో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారనీ, ఇక మేమేం తక్కువ అన్నట్టుగా కేటీఆర్ రేవంత్ అమెరికాకు అధ్యక్షుడా లేక తెలంగాణ కా అని వ్యంగంగా మాట్లాడారు రాష్ట్రంలో రుణమాఫీ పూర్తిగా జరగలేదని దమ్ముంటే రైతుల సమక్షంలో చర్చకు సిద్ధం కావాలని కేటీఆర్ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు, ఎవరి మాటలు ఎలా ఉన్నా ఈ ముగ్గురి మాటలు చూస్తున్న ,గమనిస్తున్న ప్రజలు మాత్రం అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఈ ముగ్గురు మాటల్లో ఎవరిది సత్యం ఎవరిది అసత్యం అని ప్రజల్లో చర్చ జరుగుతా ఉంది, ప్రజలచే ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజల సమస్యలపై ఆలోచించాల్సిన వాళ్లు, వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ, తమ స్థాయికి తగ్గ మాటలు మాట్లాడకుండా, దిగజారిన మాటలు మాట్లాడుతున్నారని ప్రజాభిప్రాయం, ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తుందని, రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయని, గడచిన పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ చెబుతున్నారు, మరి మీరు చేస్తున్న పని ఏంటి ప్రజా సమస్యలు పక్కకు పెట్టి వాళ్ళలాగే కాంగ్రెస్ నాయకులు కూడా వ్యక్తిగత ప్రతికారాలు తీర్చుకుంటున్నారా అనే చర్చ ప్రజల్లో జరుగుతా ఉంది, ఇప్పటికైనా అధికార ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యల పైన దృష్టి సారించాలని, ఈ వ్యక్తిగత విమర్శలని ఆపాలని ప్రజలు కోరుకుంటున్నారు, నాయకులు ప్రజలకి అందుబాటులో ఉండి వాళ్ల సమస్యల పట్ల స్పందించాలని మిమ్మల్ని ఎన్నుకున్నారని విజయ్ అన్నారు, నాయకుల ప్రతి మాటని చేష్టల్ని ప్రజలు గమనిస్తున్నారని, అసత్యాలు చెప్పరాదని వాస్తవాలు పలకాలని తెలంగాణ ప్రజల కోరిక,

## ప్రగతినగర్‌లో ఆర్ఎంపీ వైద్యుల క్రొవ్వత్తుల ర్యాలీ




**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ఇటీవల కోల్‌కత్తాలోని ఆర్‌జీకర్ హాస్పిటల్‌లో హత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్ మృతికి సంతాపం తెలియజేస్తూ శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో పారా మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రొవ్వత్తులతో సంతాప ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక ఆర్ఎంపీ వైద్యులు, మెడికల్ ఫార్మాసిస్ట్‌లు పాల్గొని ఇన్‌కాయిస్ సర్కిల్ నుండి రాజీవ్‌గృహకల్ప కాలనీ ర్యాలీని వరకు కొనసాగించారు. హత్యాచార ఘటనకు పాల్పడిన నిందితుడు సైకో సంజయ్‌రాయ్‌ని వెంటనే బెంగాల్ హైకోర్టు ఉరితీయాలని, ట్రైనీడాక్టర్ కుటుంబానికి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రాజీవ్‌గృహకల్పలోని మధర్‌థెరిస్సా సెంటర్ వద్ద పలువురు ఆర్ఎంపీ వైద్యులు మాట్లాడుతూ కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్ ఇంత కిరాతకంగా అత్యాచారానికి గురై హత్య చేయబడటం దారుణమని, నిజంగా దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. సంజయ్ రాయ్ లాంటి సైకో కామాంధులకు ఎందరో మహిళలు బలవుతున్నారని, దేశంలో మహిళలకు ఎక్కడ కూడా భద్రత



లేకుండా పోతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వాలు తమ స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటున్నాయి గానీ మహిళల రక్షణ విషయంలో ఎలాంటి కఠిన చర్యలు, చట్టాలు తీసుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు. మహిళల భద్రత కోసం దేశంలో కఠినమైన చట్టాలు తీసుకురావాలని, లేనట్లైతే సైకోలకు, కామాంధులకు, హంతకులు పేట్రేగిపోతారని, ఇలాంటి ఘటనలు ఎక్కువవుతాయని వారు భయాందోళన వ్యక్తం చేశారు. వెంటనే బాధిత కుటుంబానికి ప్రభుత్వాలు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కాపాడే వైద్యులపైనే ఇంతటి ఘోరాలు జరుగుతుంటే ప్రభుత్వాలు ఎందుకని, సైకో సంజయ్ రాయ్‌కి బెంగాళ్ హైకోర్టు వెంటనే ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కే. పద్మావతి, గౌరవ అధ్యక్షులు సీహెచ్‌వీపీ శ్రీనివాస ప్రసాద్, ప్రధాన కార్యదర్శి యు. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు విఠలాచారి, జాయింట్ సెక్రటరీ ఆర్‌హెచ్ చౌదరి, ట్రెజరర్ శిరీష, కేపీ రాజు, జగలం చంద్రయ్య, రాంనర్సయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బందు ప్రశాంతం.



మంథని ( ప్రశ్న న్యూస్) బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మంథని పట్టణంలో శనివారం రోజున బంధు పిలుపు ఇవ్వడం జరిగింది మంథని పట్టణ ప్రజలందరూ కూడా ఈ బందులో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఉదయం నుండే పట్టణంలోని అన్ని వర్తక వ్యాపారాలు మూతపడ్డాయి హిందూ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు హిందువులందరూ స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేసినారు హిందువులందరూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించాలని వారికి అండగా నిలవాలని వారు అధైర్య పడకుండా నైతిక మద్దతు ఇవ్వాలని తెలిపారు భారతదేశంలో హిందువులపై దాడులు జరగకుండా అందరూ ఐకమత్యంగా ఉండాలని పార్టీలకతీతంగా హిందువులందరూ ఐకమత్యంగా కలిసి ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ ఎక్కడో జరుగుతుంది మాకేంది అనుకోకుండా మనం కూడా వాళ్ళకు నైతికంగా మద్దతు ఇచ్చి మనోధైర్యాన్ని నింపాలని పిలుపునిచ్చారు. హిందువులకు ఏమైనా జరిగితే అందరం పార్టీలకతీతంగా ఒక్కటవ్వాలని హిందువులందరి తరఫున వారు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు కొత్త శ్రీనివాస్, కనుకుంట్ల స్వామి, కొండపాక సత్య ప్రకాష్, రాపర్తి సంతోష్, లింగం శంకర్, మేడగోని రాజ మొగిలి గౌడ్, సబ్బని సంతోష్, గర్రెపల్లి వెంకన్న ,ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే అరేకపూడీ గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఐటీ శాఖ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును వారి నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి చేర్చించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని పలు అభివృద్ధి పనులకై నిధులు మంజూరు చేయాలని కోరారు, వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించాలని,ముంపు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ప్రథమ ప్రాధాన్యతగా పనులను చేపట్టాలని, అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని పనిచేస్తే ప్రజా సమస్యలు తగ్గి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయని, డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయ లోపం వలన పనులు సరిగ్గా జరగడం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ మంత్రి శ్రీధర్ బాబును కోరారు.చెరువులు, పార్కులు ,డ్రైనేజి, సీసీ రోడ్ల వంటి మౌలిక వసతుల కల్పన కై దృష్టి పెట్టాలని,అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని, చెరువుల సుందరికరణ పనులు వేగవంతం చేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, పనులలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, నిధులు మంజూరు చేసి, త్వరలోనే అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియచేసారు.

## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

**- ప్రతి వారం కాంప్లెక్స్ లోని 3 పాఠశాలలను తనిఖీ చేయాలి**

**- పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



మంథని ( ప్రశ్న న్యూస్) శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై అంతర్గాం , పాలకుర్తి, రామగుండం మండలాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి వారం కాంప్లెక్స్ పరిధిలో కనీసం 3 పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు



సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. విద్యా సంవత్సరం ముగిసే నాటికి మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలోని తహసిల్దార్ లతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని వ్యక్తి

## నేడు రియల్ హీరో నేతాజీ అదృశ్యం అయిన రోజు



నేతాజీగా ప్రసిద్ధిగాంచిన గొప్ప స్వతంత్ర్య సమరయోదుడు సుభాష్ చంద్రబోస్. 23 జనవరి 1897న భారత దేశంలోని ఒడిషా లోని కటక్ పట్టణం లో ఒక ధనిక కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ బోస్ లాయరు. తీవ్రమైన జాతీయవాది. బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కి కూడా ఎన్నికయ్యాడు. తల్లి పేరు ప్రభావతి దేవి. బోస్ విద్యాభ్యాసం కటక్‌లోని రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలోను, ఆపై కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం లోను సాగింది. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ ర్యాంకులో నిలిచాడు. ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడు. అయినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొననారంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించ సాగాడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మరణం పై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీ తో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యం ను ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వం ను సింగపూర్ లో ఏర్పరచాడు. బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ మరియు జపానుతో అతని మిత్రత్వం పై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి.

కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది. 18 ఆగస్టు, 1945 లో తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదం లో బోసు మరిణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు.

## ఏనుగుల హల్చల్

**శ్రీకాకుళం** వంగర మండలం, వివిఆర్ పేట గ్రామ సమీప పంట పొలాల్లో ఏనుగుల గుంపు బీభత్సం సృష్టిస్తున్నాయి గత వారం రోజులు నుండి పంట పొలాలలో సంచరిస్తూ జొన్న, వరి చెరకు పంటలను ధ్వంసం చేస్తున్నాయి.. దీంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే అటవీ శాఖ అధికారులు పోలీసులు చేరుకొని సమీక్షిస్తున్నారు మరోవైపు గుంపు లో ఏడు ఏనుగులు ఉండగా ఒక ఏనుగు ప్రసవించి ఏనుగు పిల్ల పుట్టడంతో ఎవరు దగ్గరికి వెళ్లడానికి సాహసించడం లేదు.. దీంతో గ్రామస్తులలో ఆందోళన నెలకొంది.. ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయోనని భయాందోళన నెలకొంది.. అధికారులు స్పందించి తక్షణమే వాటిని అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు...

## కేబినెట్ సమావేశం ఆగస్టు 28కి వాయిదా

**అమరావతి** సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం ఆగస్టు 28కి వాయిదా పడింది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయం మొదటి బ్లాక్ లో సమావేశం కానువతా. 24 తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వ శాఖలను సీఎస్ సీఎస్ కార్యాలయంఆదేశించింది. ముందు ఈ నెల 27న కేబినెట్ సమావేశం ఉంటుందని సమాచారం సీఎస్ కార్యాలయం ఇచ్చింది. సాంకేతిక కారణాల వల్ల మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్టు మంత్రులకు సమాచారం అందింది

## పులివెందులలో న్యూ వికాస్ హై స్కూల్ విద్యార్థి రాజేంద్రపై దాడి.

**కడప** పులివెందుల లోని న్యూ వికాస్ హైస్కూలు విద్యార్థి రాజేంద్రపై దాడి జరిగింది. వివరాల్లోకి వెళితే పులివెందుల పట్టణంలోని ప్రైవేట్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న రాజేంద్ర అనే విద్యార్థి పై మాజీ మంత్రి వివేకానంద హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి దాడి చేశారు. పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పులివెందుల మండలం మోట్నూతల పల్లె గ్రామానికి చెందిన గంగరాజు వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. అతని కుమారుడు రాజేంద్ర ను పులివెందులలోనే ప్రైవేట్ స్కూల్లో పదో తరగతి చేర్పించాడు. రాజేంద్ర అనే విద్యార్థి అదే పాఠశాలలో చదువుతున్న దస్తగిరి కుమార్తె తో మాట్లాడుతున్నారని విషయం పైన దస్తగిరి ఆ విద్యార్థిని స్కూల్ నుంచి బయటికి వచ్చి దాడి చేసి గాయపరిచారు. దీంతో ఎస్ఐ నారాయణ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్ కి వెళ్లి, దస్తగిరి స్కూల్లో నుంచి రాజేంద్ర అనే విద్యార్థిను బయటికి తీసుకెళ్లే సిసి ఫుటేజ్ లను పరిశీలించారు. అనంతరం పాఠశాల యాజమాన్యంతో ఎస్ఐ నారాయణ విద్యార్థి పై దాడి సంఘటన గురించి కొన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థుల పొలం బాట

**వ్యవసాయంలో విద్యార్థినిలకు మెళకువలు .**



**రుద్రవరం :** రుద్రవరం కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థు లు పొలం బాట పట్టారు. శనివారం అగ్రికల్చర్ ఫీల్డ్ విజిట్ లో భాగంగా ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో విద్యార్థినీలు పొలానికి వెళ్లి నాటు వేసినారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకాలు కొన్ని నేర్పుతాయి. ఇప్పుడు క్షేత్రస్థాయి అధ్యయననీ జీవితాన్ని నేర్పుతుంది అన్నారు.తల్లి తండ్రుల విలువ కూడా తెలుస్తుంది అని చెప్పారు.ఆహార క్షేత్రంలో మన రైతుల పడే శ్రమ, కష్టం ప్రత్యక్షంగా విద్యార్థినిలు చూశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు50 విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించండి



**సి.బెళగల్** సి.బెళగల్ మండలం పోలకల్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని శ్రావణి ఆధ్వర్యంలో కోల్కత్తాలోని ప్రభుత్వ వైద్య కళాశాల లో డ్యూటీ లో ఉన్న మహిళా డాక్టర్ అత్యాచారంపై పోలకల్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణి మాట్లాడుతూ మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందని, ఆడపిల్లలపై చిన్న పెద్ద అనే తేడా లేకుండా మహిళలపై హత్యాచారాలు జరుగుతున్నాయని ,ఇలాగైతే దేశంలో మహిళల మనుగడకు రక్షణ లేకుండా పోతుందని ఆమె తెలిపారు. అనంతరం కోల్కతా లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో డ్యూటీలో ఉన్న మహిళ డాక్టర్ మౌమిత అత్యాచారం చేసి హత్య చేశారు అని,పోలకల్ హాస్పటల్ సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, హెల్త్ సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్పి , ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. హబ్సిగూడ వద్ద జరిగిన ప్రమాదం చూస్తే గుండ తరక్కుపోతుంది. ఈ దుర్ఘటనలో పదోతరగతి చదువుతున్న విద్యార్థిని మృతి చెందింది. స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న ఆటో ఒకటి సిగ్నల్ పడిందని ఆగి ఉంది. ముందు బస్ ఉందని దాన్ని వెనుకాల ఆటో ఆగిఉంది. ఇంతలో మృత్యువులా వచ్చిందో టిప్పర్. ఆగి ఉన్న ఆటోను వెనకాల నుంచి ఢీ కొట్టింది. బలంగా ఢీ కొట్టిన టిప్పర్ దాటికి ఆటో ఒక్కసారిగా బస్ కిందికి వెళ్లిపోయింది. ఈ దుర్ఘటనలో పదోతరగతి విద్యార్థి సాత్విక మృతి చెందింది. ఆ పాప తార్నాకలోని కిమితి కాలనీకి చెందిన విద్యార్థిని. ఆమె హబ్సిగూడలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో చదువుతోంది. ఈ ప్రమాదాన్ని చూసిన వారికి ఒళ్లు జలధరించడం ఖాయం. టిప్పర్ ఢీ కొట్టడంతోనే ముందు ఉన్న బస్ కిందికి ఆటో వెళ్లిపోయిందంటే అర్థంచేసుకోవచ్చు. ఆ టిప్పర్ ఎంత వేగంతో వస్తుందో. ప్రమాదంలో ఆటోలో ఇరుకున్న డ్రైవర్, విద్యార్థి సాత్వికను అతికష్టమ్మీద స్థానికులు బయటకు తీశారు. ఇద్దర్నీ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు పాలైన సాత్విక ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ చనిపోయింది. డ్రైవర్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామం కోసం సీఎం క్యాంప్ ఆఫీసుకు పాదయాత్ర

**అదిలాబాద్ :** గ్రామ సమస్యలు తీర్చాలని, గ్రామానికి కనీస రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ముందు రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు పెందూర్ ధర్ము అనే ఆదివాసి నాయకుడు. ఇది గత నెల 6న కుమ్రం భీం జిల్లా కలెక్టర్ వన మహోత్సవం కార్యక్రమానికి తిర్యాణి వెళ్ళినప్పుడు జరిగిన ఘటన. సమస్య తీరుస్తామని కలెక్టర్ చెప్పడంతో ధర్నా విరమించారు. కానీ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని మరోసారి రోడ్డెక్కాడు ఆ నేత. తిర్యాణి మండలంలోని మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం ఎంతోమంది అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి వేడుకున్నా చింత తీరడం లేదని విసుగు చెందారు పెందూర్ ధర్ము. ఇక నేరుగా సీఎంనే కలిసి సమస్యలు చెప్పాలని భావించి పోరు తలపెట్టారు. ఆగస్టు 15న గాంధీ వేషధారణ చేపట్టి తిర్యాణి నుంచి హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయానికి పాదయాత్రగా బయలుదేరాడు. ఆగస్టు 15 నాడు మొదలుపెట్టిన ధర్ము పాదయాత్రకు గ్రామస్తులు మద్దతు తెలిపారు. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని గ్రామంలోని దేవాలయాల్లో పూజలు నిర్వహించి కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రగా స్టార్ట్ చేశారు. ఇప్పుడు ఆ పాదయాత్ర మంచిర్యాల జిల్లా దాటి పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించింది.శాంతియుత మార్గంలో నడిచేందుకు గాంధీ వేషధారణలో చేతిలో జాతీయ జెండా పట్టుకొని పాదయాత్ర చేస్తున్నారు. దారిపొడవునా ఆయనను ప్రజలు పలకరిస్తూ ఆదరిస్తూ సహాయం చేస్తున్నారు. లక్ష్యం నెరవేరాలని కోరుతున్నారు. రెండో రోజు ధర్ము పాదయాత్ర మంచిర్యాల జిల్లాలో కొనసాగింది. మూడవరోజు మంచిర్యాల నుంచి పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించింది. తర్వాత కరీంనగర్ అనంతరం సిద్దిపేట మీదుగా వారం రోజుల్లో హైదరాబాద్‌కు చేరుకుంటారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలం చాలా వెనుకబడి ఉందని, గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్డు మార్గాలు లేక గర్భిణీలు, బాలింతలు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా తమ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేశామన్నారు. ఎన్నోసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగినా పట్టించుకోలేదన్నారు. ఇక వేరే మార్గం లేక ముఖ్యమంత్రినే కలిసి సమస్యలువిన్నవించాలని నిర్ణయించుకున్నట్టు వివరించారు. తిర్యాణి నుంచి హైదారాబాద్‌కు పాదయాత్ర చేయాలనీ నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. హైదారాబాద్ చేరుకున్న తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తిర్యాణి మండల సమస్యలు తెలియజేస్తానన్నారు ధర్ము. మారుమూలగ్రామాల్లో రహదారులు, వ్యవసాయ రైతుల బాగు కోసం ప్రాజెక్టు, ఇతర సమస్యలు సీఎంకి వివరిస్తామన్నారు. ఓసారి సీఎం సైతం తమ గ్రామానికి రావాలని ఆహ్వానించబోతున్నట్టు ధర్ము అన్నారు.

# ఏపీలో మరో ఏడు విమానాశ్రయాలు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఏడు విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం 7 ఎయిర్ పోర్టులు ఉండగా, వాటిని 14కు విస్తరించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. 2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి చేస్తామన్నారు. శుక్రవారం ఢిల్లీకి వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు కీలక భేటీల్లో పాల్గొన్నారు. కేంద్ర జలవనరుల శాఖమంత్రితో సమావేశమయ్యారు. ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులను విడుదల చేయాలని చంద్రబాబు కోరారు. శనివారం నాడు సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమీక్షలో పాల్గొన్నారు.అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో ప్రస్తుతం ఉన్న 7 ఎయిర్‌పోర్టులను 14కు విస్తరించాలని భావిస్తున్నట్లు చెప్పారు. విజయవాడ, రాజమహేంద్రవరం, కడప ఎయిర్ పోర్టుల్లో టెర్మినల్ సామర్థ్యం పెంపు పనులపై సైతం చంద్రబాబుతో సమీక్షించినట్లు తెలిపారు. ఏపీ ప్రభుత్వం భూమని గుర్తించి, కేటాయిస్తే రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, దగదర్తి, నాగార్జునసాగర్, కుప్పంలలో నూతన విమానాశ్రయాల ఏర్పాటు కోసం గుర్తించినట్టు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం, విమానయానశాఖ కలిసి పనిచేస్తాయన్నారు.ఏపీలోని ఎయిర్‌పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏపీ ప్రభుత్వం విమానాశ్రయాలకు భూమిని గుర్తించి కేటాయిస్తే కొత్త ఎయిర్‌పోర్టుల పనులపై శాఖ నుంచి సహాయం అందిస్తామన్నారు. పుట్టపర్తి ఎయిర్‌పోర్టును ప్రభుత్వ సంస్థగా మార్చేందుకు చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు. మరోవైపు రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచన అన్నారు. అయితే రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా చేయడానికి విమానాశ్రయాల పాత్ర కీలకమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఏపీలో సీ ప్లేన్ పాలసీపై సైతం రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ చేస్తోంది.ఢిల్లీలో పర్యటనలో బిజీగా ఉన్న చంద్రబాబు నేడు మరికొందరు కేంద్రం పెద్దలతో సమావేశం అవుతారు. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చంద్రబాబు భేటీ అయ్యే అవకాశం ఉంది. చంద్రబాబుకు ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ దొరికినట్టు సమాచారం. కేంద్రం బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయింపులపై ధన్యవాదాలు తెలపుతారు. పోలవరం నిధులతో పాటు రాజధాని అమరావతికి నిధులు విడుదల సహా రాష్ట్ర రాజకీయ పరిస్థితిపై ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించనున్నారు.

## సిఆర్‌ఓ, సప్తగిరి వసతి సముదాయాల వద్ద

# టీటీడీ ఈవో తనిఖీలు





**తిరుమల** తిరుమలలోని సప్తగిరి సత్రాలు, సిఆర్‌ఓ కార్యాలయాన్ని టీటీడీ ఈవోశ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవోశ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్లతో కలిసి శనివారం తనిఖీలు చేశారు. మొదట సప్తగిరి సత్రాలు వద్ద గదులను పరిశీలించి కారిడార్లు, బాత్రూమ్లలో పరిశుభ్రత, స్విచ్బోర్డులు, జలప్రసాదం, పరుపులు, మంచాలు, బెడ్షీట్లను పరిశీలించారు. గదులను ఆధునీకరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డీప్క్లీనింగ్ చేపట్టాలని అధికారులను ఈవో ఆదేశించారు. తరువాత యాత్రికులతో ఈవో మాట్లాడి కౌంటర్ల వద్ద గదుల కేటాయింపు ప్రక్రియను పరిశీలించారు. తరువాత సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయంలో భక్తులకు గదుల కేటాయింపు ప్రక్రియను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డు, ఇన్ఫర్మేషన్ కియోస్కను తనిఖీ చేయడంతోపాటు కర్ణాటక, కళ్లకురిచి నుంచి వచ్చిన భక్తులతో ఈవో మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఎన్నీ గదులు అందుబాటులో ఉన్నాయనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిఏసిలలో యాత్రికులకి లాకర్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే విషయం అనౌన్స్మెంట్లు చేయాలని, తద్వారా వాటి లభ్యతను బట్టి అవసరమున్న భక్తులకు కేటాయించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# రేణిగుంటలో ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి



**తిరుపతి :** శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ దంపతులకు మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు.తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డిఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్.పి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీష తదితర అధికారులు హజరయ్యారు.తరువాత . భారత ఉప రాష్ట్రపతి గారు నెల్లూరు జిల్లాలోని అక్షర విద్యాలయ క్యాంపస్ మరియు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం మరియు స్వర్ణ భారత ట్రస్ట్ 23 వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి బయల్దేరి వెళ్ళారు.

# పిల్లల ప్రాణాలతో చెలగాటం వద్దు



**శ్రీకాళహస్తి** గత మూడు రోజులుగా శ్రీకాళహస్తి పట్టణంలోని పాఠశాలల మరియు కళాశాలల బస్సులను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో 9 బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఇందులో 5 బస్సులు విద్యార్థులను పరిమితికి మించి తీసుకువెళ్లడం, 2 బస్సులు డ్రైవర్లకు సరైన లైసెన్స్ లేకుండా అంటే ఐదు సంవత్సరాల అనుభవం లేకుండా నడుపుతున్నట్లు గుర్తించాము మరియు 2 బస్సులకి ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ కేసుల ద్వారా టాక్స్ మరియు పెనాల్టీలు రూపేనా 70 వేల 400 రూపాయలు వసూలు చేయడం జరిగింది.ఈ తనిఖీలలో చాలా బస్సులలో విద్యార్థులను పరిమితికి మించి తరలిస్తున్నట్లు గుర్తించాము.ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాలల యాజమాన్యాలు గమనించి విద్యార్థుల సంఖ్యను అనుసరించి సరిపడా బస్సులు ఏర్పాటు చేసుకోవాలని కోరుచున్నాను. ఈ తనిఖీలు ఇకముందు కూడా కొనసాగుతాయి. ఎవరైనా సరియైన రికార్డ్స్ లేకుండా మరియు అనుభవం లేని డ్రైవర్లచే పాఠశాల బస్సులను నడిపినట్లు గమనించిన యెడల ఆ వాహనాలను నిర్బంధించడం జరుగుతుంది. కావున పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వాహనాలు నడిపి విద్యార్థులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చవలసిందిగా కోరుచున్నాను. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటానని దామోదర్ నాయుడు,మోటార్ వాహన తనిఖీ అధికారి అన్నారు

## ప్రతీ ఒక్కరూ సామాజిక

# స్పృహ కలిగి ఉండాలి



**రాజన్న** 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి 72 మంది గ్రామీణ యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేత. పోలీస్ శాఖ,ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతీ, యువకులకు నిర్ణీత రుసుముతో కూడిన లైసెన్స్ లు అందించడం అభినందనీయం. జిల్లాలో 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ చొరవతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళ ఏర్పాటు చేసి రుద్రంగి, వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువతి యువకులకు అవగాహన కల్పించి, వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, డ్రైవింగ్ లైసెన్సు కి సంబంధించిన ఆన్లైన్ పరీక్ష పై అవగాహన కల్పించి, పరీక్షలో ఆర్హత సాధించిన 72 మందికి ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో లర్నింగ్ లైసెన్స్ అందించి వారికి డ్రైవింగ్ టెస్ట్ పెట్టి అర్హత సాధించిన వారికి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రవాణా శాఖ అధికారులతో కలసి లైసెన్స్ లు పంపిణీ చేసిన విప్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక స్పృహతో మంచి కార్యక్రమానికి నాంది పలికారని, శాంతి భద్రతలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ జిల్లా పోలీసులు విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లా పోలీస్ శాఖ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో శాంతి భద్రతలను కాపాడుతునే విన్నూత కార్యక్రమాలతో ప్రజలకు చేరువ అవుతున్నారని, పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ వట్టి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. డ్రైవింగ్ వచ్చి అర్హులైన వారందరూ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన సందర్భాలలో మొదటగా అడిగేది లైసెన్స్ అని, ప్రమాదాలు జరిగిన సమయాల్లో లైసెన్స్ కలిగి ఉండటం వలన ప్రమాద భీమా లాంటివి వర్తిస్తాయన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు తీసుకుంటున్న చర్యల పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించారు.అంతే కాక లైసెన్స్ మేళ కార్యక్రమంలో భాగంగా ఐ డి టి ఆర్, సేవలను కూడా ఉపయోగించుకోవలని, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న యువత స్వయం ఉపాధి వైపు వెళ్లాలని ప్రభుత్వ తోడ్పాటు కూడా అర్హులందరికీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. జిల్లాలో వాహనాల తనిఖీ సమయాల్లో అధిక సంఖ్యలో వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని గుర్తించామని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని, జిల్లాలో లైసెన్స్ తీసుకోవడానికి చాలా మంది వాహనదారులు పడుతున్న ఇబ్బందులు, అవగాహన లేమి అంశాలను పరిగణనలోకి తీసుకొని పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్ణిత రుసుముతో దశల వారిగా లైసెన్స్ మేళ నిర్వహించి లైసెన్స్ లు అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఉండాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, డీటీఓ లక్ష్మణ్, సిఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రూట్ సలాడ్‌లో పురుగులు



**వికారాబాద్** వికారాబాద్ జిల్లా తాండూరులో మిలాప్ జ్యూస్ సెంటర్‌లో ఒక కస్టమర్ ఫ్రూట్ సలాడ్ ఆర్డర్ చేసాడు. ఫ్రూట్ సలాడ్ ొలో పురుగులను గుర్తించి అధికారులకు సమాచారం అందించాడు.అధికారులు వచ్చి జ్యూస్ సెంటర్ ను సీజ్ చేసారు.

# విద్యుత్ షాక్‌తో ఒరిస్సా యువకుడు మృతి

**ఖమ్మం** ఖమ్మం జిల్లా మధిరలో పేరడైజ్ రెస్టారెంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రెస్టారెంట్లో పని చేస్తున్న ఒరిస్సా కు చెందిన యువకుడు షేఫ్ నిజాముద్దీన్ ( 22 ) అక్కడికక్కడే మృతి చెందాడు. ఫ్రిజ్లో ఆహార పదార్థాలు తీసేటప్పుడు ఫ్రిడ్జ్ విద్యుత్ షాక్ కు గురై యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రూప్ వన్ ఎగ్జామ్స్ టైమింగ్ మార్పు

**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా సమయాల్లో మార్పులు చేశారు. టీజీపీఎస్సీ నిర్వహించనున్న గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్ లను మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 మెయిన్స్ అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరగనున్నాయని తెలిసిందే. తొలుత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు పరీక్ష నిర్వహిస్తామని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.

## గ్రూప్ 1 మెయిన్స్‌కు 31,382 మంది క్వాలిఫై

తెలంగాణలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈ ఏడాది జూన్ 9న టీజీపీఎస్సీ ప్రిలిమినరీ ఎగ్జామ్ నిర్వహించింది. మొత్తం 897 పరీక్ష కేంద్రాల్లో 4.03 లక్షల మంది అభ్యర్థులు ప్రిలిమ్స్ ఎగ్జామ్ కు హాజరయ్యారు. 1:50 నిష్పత్తిలో ఈ పరీక్ష ఫలితాలను టీజీపీఎస్సీ జులై 7న విడుదల చేసింది. ఆ లెక్కన 31,382 మంది అభ్యర్థులు గ్రూప్ 1 మెయిన్స్‌కు క్వాలిఫై అయ్యారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు ఆ అభ్యర్థులను టీజీ పీఎస్సీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించనుంది.

## తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ 2024 ఎగ్జామ్ షెడ్యూలు..

- అక్టోబర్ 21, 2024: జనరల్ ఇంగ్లిష్ (అర్హత సాధిస్తే చాలు)
- అక్టోబర్ 22, 2024: పేపర్-1 (జనరల్ ఎస్సే)
- అక్టోబర్ 23, 2024: పేపర్-2 (హిస్టరీ, కల్చర్ అండ్ జాగ్రఫీ)
- అక్టోబర్ 24, 2024: పేపర్-3 (ఇండియన్ సొసైటీ, కానస్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్)
- అక్టోబర్ 25, 2024: పేపర్-4 (ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్)
- అక్టోబర్ 26, 2024: పేపర్-5 (సైన్స్ ఉ టెక్నాలజీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్)
- అక్టోబర్ 27, 2024: పేపర్-6 (తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అవతరణ)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లు పూర్తయినప్పటికీ ఒక్కసారి కూడా గ్రూప్ 1 ఉద్యోగాలు భర్తీ చేయలేదు. రెండు దఫాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చినా, ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ ప్రక్రియను సైతం పూర్తిచేయలేకపోయింది. దాంతో గత ఎన్నికల్లో నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపారు. రెండు పర్యాయాలు గ్రూప్ 1 ఎగ్జామ్ జరిగినా, తప్పిదాలతో రెండు సార్లు ప్రిలిమినరీ ఎగ్జామ్ రద్దు చేశారు. పేపర్లు లీకయ్యాయని ఒకసారి ఎగ్జామ్ రద్దు చేయగా, బయోమెట్రిక్ తీసుకోకుండా ఎగ్జామ్ నిర్వహించారని కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడం సహా పలు కారణాలతో మరోసారి గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసింది. పాత చైర్మన్ జనార్ధన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయగా, అప్పటి గవర్నర్ తమిళిసై ఆమోదించారు. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని టీజీపీఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

# రుణమాఫీ నిరసనలు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిన సంగతి తెలిసిందే. జులై 18న తొలి విడత, జులై 31న రెండో విడత, ఆగస్టు 15న మూడో విడతగా మెత్తం రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశారు. అయితే కొందరు రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో ఆయా రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు. పలు జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, రహదారులపై కూర్చొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. అర్హులైన రైతులకు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రైతుల పక్షాన నిలబడేందుకు బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రుణమాఫీపై పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలని డిసైడ్ అయింది. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో నేడు భేటీ అయ్యారు. సంపూర్ణ రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై కాంగ్రెస్ నామమాత్ర రుణమాఫీ చేసిందని ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. రేపటి నుంచి రైతులతో కలిసి ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అన్ని మండల, జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. సమావేశం అనంతరం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడిన కేటీఆర్.. ఇంటింటికీ తిరిగి రుణమాఫీపై వివరాలు సేకరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో 60శాతం మందిక రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రేపటి నుంచి ఆందోళను ఉధృతం చేయటంతో పాటు రైతుల నుంచి వివరాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇన్‌ఛార్జిని నియమిస్తామని.. కలెక్టర్లకు నివేదికలు సమర్పిస్తామని చెప్పారు.కాగా, రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అంటోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలకు కామెంట్లకు గట్టిగా కౌంటర్ ఇస్తోంది. తాము ఇచ్చిన మాట ప్రకారం.. అర్హులైన రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అందు కోసం మూడు విడతల్లో రూ. 31 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అర్హులైనా రుణమాఫీ కాని రైతుల కోసం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు

# ఘర్షణ నేపథ్యంలో కేసులు నమోదు



**సిద్దిపేట** సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు క్యాంప్ ఆఫీస్ లోకి అక్రమంగా ప్రవేశించి ఫ్లెక్సీ చింపివేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిద్దిపేట ఏసీపీ మధు వివరించారు. కేసుల వివరాలు తెలియపరుస్తూ శుక్రవారం అర్ధరాత్రి కాంగ్రెస్ కార్యకర్తలు అత్తు ఇమామ్, మమ్మద్ గౌస్‌ఉద్దీన్, నవాజ్ బాబా, మున్నా, నలుగురు కలిసి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ లోకి అక్రమంగా ప్రవేశించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అని రాసి ఉన్న ఫ్లెక్సీ బోర్డును చింపివేసారు. ఎమ్మెల్యే పిఎ సురేష్ కుమార్ పిర్యాదు తో పోలీసులు కేసు నమోదు చేసారు. కాంగ్రెస్ కార్యకర్తలు మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని టిఆర్ఎస్ కార్యకర్తలు ఫ్లెక్సీలు కట్టిన విషయం తెలిసిందే. . రుణమాఫీ పూర్తిగా రెండు లక్షలు మాఫీ చేయడం జరిగింది. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పదవికి రాజీనామా చేస్తానని అప్పట్లో ప్రకటించినందున రాజీనామా చేయాలని నాలుగైదు ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. ఘర్షణ నేపథ్యంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మి బాబు సిబ్బందితో కలిసి ఇరువర్గాలను సామరస్యంగా మాట్లాడి ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలు చేపట్ట వద్దని హెచ్చరించారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**శ్రీకాళహస్తి** కోల్ కత్తా లోని ఆర్ జి కర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ ఘటన పై శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో వైద్యులు ప్లే కార్డులు చేత పట్టుకొని నిరసన తెలిపారు. ఓ పి సేవలు నిలిపివేశారు. అత్యవసర సేవలు మాత్రం అందుబాటులో ఉంటాయి. మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ శనివారం ర్యాలీ చేశారు

అనంతరం బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు దేశంలో చోటు చేసుకోవడం శోచనీయమని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి ఆవరణలో కూడా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం జూనియర్ మహిళా డాక్టర్ మృతికి మౌనం పాటించారు కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై విలీనం జోస్యాలు

తెలంగాణ రాష్ట్ర సమితి అధికారాన్ని దక్కించుకుంది. ఈ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీని ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలో అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టింది. 2023 ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఫినిక్స్ పక్షి లాగా దూసుకొచ్చింది. అధికారాన్ని దక్కించుకుంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.

### సాధ్యమవుతుందా.?

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కేసీఆర్ కుమార్తె కవిత అరెస్టు అయ్యారు. ప్రస్తుతం ఆమె ఢిల్లీలో శిక్ష అనుభవిస్తున్నారు. గత ఐదు నెలలుగా జైల్లో ఉంటున్నారు. ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టులు సమ్మతం తెలపడం లేదు. ఈ దశలో కవితకు బెయిల్ రావాలంటే కచ్చితంగా కేసీఆర్ తన పార్టీని బీజేపీలో విలీనం చేస్తారని కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు మంత్రి పదవి, హరీష్ రావుకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడి పదవి లభిస్తుందని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కేసీఆర్ తన పార్టీని కాంగ్రెస్లో విలీనం చేస్తారని ఎందుకంటే ఆయన ప్రభుత్వ హయాంలో ఎన్నో అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ నిలుపుదల చేయాలంటే కచ్చితంగా కేసీఆర్ తన పార్టీని కాంగ్రెస్లో విలీనం చేయాల్సిందేనని పేర్కొన్నారు.

### గత ఉదంతాలు ఏం చెబుతున్నాయి

భారత రాష్ట్ర సమితికి గత అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు వచ్చాయి. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలు వచ్చాయి. ఇక ఆ పార్టీ కి బాస్ గా కెసిఆర్ ఉన్నారు. మనదేశంలో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలలో భారత రాష్ట్ర సమితి కూడా ఒకటి. వ్యూహాత్మక పొత్తులు ఎన్నికల్లో సహకారం వంటి అంశాల ఆధారంగా ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీలకు మద్దతు పలికాయి. ఇప్పటికీ ఆ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. ఇలాంటి రాజకీయాలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో భారత రాష్ట్ర సమితి విలీనం అనేది దాదాపు అసాధ్యమని మీడియాలో ఎప్పటికీ ఫోకస్ మోడ్ లో ఉండాలి కాబట్టి రాజకీయ నాయకులు అలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జేడీయూ, డీఎంకే, అన్నా డీఎంకే, ఆర్జేడీ వంటి పార్టీలు జాతీయ పార్టీలలో విలీనం అవుతాయని గతంలో వార్తలు వచ్చాయి. వాస్తవానికి అవేవీ కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం తెలంగాణలో భారత రాష్ట్ర సమితి కూడా జాతీయ పార్టీలో విలీనమవుతుందని వార్తలు వస్తున్నాయి. చివరికి అవి వార్తలు గానే మిగిలిపోతాయి. కాకపోతే రాజకీయ నాయకులు చేసే వ్యాఖ్యల వల్ల మీడియాకు ఒక మసాలా దొరుకుతుంది. ఆ వార్తలు చదివే వారికి కాస్త కాలక్షేపం లభిస్తుంది. అంతే అంతకుమించి ఏమీ లేదు.

# చిక్కుల్లో కర్ణాటక సీఎంసిద్ధరామయ్య

దీనికి సంబంధించిన సమాచారం అందినట్లు సీఎం కార్యాలయం వెల్లడించింది. ముడా భూముల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రదీప్ కుమార్, టీజే అబ్రహామ్, స్నేహమయి కృష్ణ అనే ముగ్గురు సామాజిక కార్యకర్తలు పిటిషన్లు దాఖలు చేశారు. ఇందులో సిద్ధరామయ్యకు ప్రమేయం ఉందని వారు ఆరోపించారు. 'గవర్నర్ నిర్దేశించిన ప్రకారం అవినీతి నిరోధక చట్టం, 1988లోని సెక్షన్ 17, భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 218 ప్రకారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి అభ్యర్థనపై గవర్నర్ నిర్ణయం కాపీ ఇది' అని గవర్నర్ సెక్రెటరీ లేఖను విడుదల చేశారు.కాగా, ఈ ఆరోపణలను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఇవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన ఆరోపించారు. ముడా కేసులో ముఖ్యమంత్రికి గత నెలలో షోకాజ్ నోటీసు జారీ చేసిన గవర్నర్ ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని, మిమ్మల్ని ఎందుకు విచారించకూడదో చెప్పాలని కోరారు. దీంతో ప్రాసిక్యూషన్‌ను అనుమతించవద్దని గవర్నర్‌ను కోరుతూ రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసింది. నోటీసును ఉపసంహరించుకోవాలని సిద్ధరామయ్య నేతృత్వంలోని ప్రభుత్వం సూచించింది. గవర్నర్ రాజ్యాంగ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడింది. దీంతో ముడాలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయాలంటూ అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడు టీజే అబ్రహం వేసిన పిటిషన్‌పై గవర్నర్ నోటీసులు జారీ చేశారు. కోట్లాది రూపాయల కుంభకోణం వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఆయన లోకాయుక్త ఈ మేరకు పిటిషన్ వేశారు. సిద్ధరామయ్య, ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర రూ.4000 కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారని ప్రధాన ప్రతిపక్షం బీజేపీ ఆరోపిస్తోంది. మైసూరులో సీఎం తన సతీమణి పార్వతమ్మ పేరిట చట్టవిరుద్ధంగా కోట్ల విలువజేసే భూములు కేటాయించుకున్నారనేది వారి వాదన.గవర్నర్ తాజాగా ఇచ్చిన అనుమతులను న్యాయస్థానాల్లో ఎలా పోరాడాలనే విషయంపై ఇందులో చర్చిస్తారని తెలుస్తోంది. న్యాయ విచారణను తప్పనిసరిగా ఎదుర్కొనాల్సిన పరిస్థితే ఎదురైతే సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయొచ్చనే ప్రచారం జరుగుతోంది. అది వాస్తవరూపం దాల్చితే ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలను అందుకుంటారనే వాదనలు లేకపోలేదు.

# ఫ్యూచర్ సిటీ ప్రణాళికపై రేవంత్ సమీక్ష

ఆర్‌ఆర్‌ఆర్ వరకు ఈ మెట్రో మార్గం అనుసంధానం ఉండేలా మ్యాప్ ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్త హైకోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో సర్వీసుల ప్రణాళికలు సైతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు, మెట్రో మార్గాలకు భూ సేకరణపై వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హితవు పలికారు. రంగారెడ్డి జిల్లాలోని బెగరికంచ ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేయనుందని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లో ఉండే ప్రజలు ఎలా ఉంటారో బెగరికంచలో ఉండే వాళ్లు కూడా గొప్పలు చెప్పుకునే విధంగా ఈ ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉంటుందని రేవంత్ రెడ్డి చెప్పారు. బెగరికంచె సిటీకి విదేశాల నుంచి రూ.వేల కోట్ల పెట్టబడులు తెచ్చి హెల్త్, స్పోర్ట్, ఇతర కంపెనీలకు హబ్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ తెలుగు పదాన్ని తప్పుగా పలికిన హరీశ్‌రావు. మరోవైపు హైదరాబాద్‌లో కొత్తగా మరో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుండటంతో దానికి 100 ఎకరాల భూమిని కేటాయించడానికి తెలంగాణ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీసీసీఐ నగరంలో మరో కొత్త స్టేడియాన్ని నిర్మించనుందని దానికి భూమిని కేటాయిస్తామని ప్రకటించారు.

# ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

గతంలో హామీ ఇచ్చింది. అలాగే ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది. కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో పోలవరం నిధుల మంజూరుపై ప్రధానితో చంద్రబాబు మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం సహకారంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిసింది. అమరావతికి కేంద్రం బడ్జెట్‌లో రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అమరావతికి ప్రకటించిన నిధుల విడుదలపైనా చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీ దగ్గర వాకబు చేసినట్లు సమాచారం. వీటితో పాటుగా వెనకబడిన జిల్లాల జాబితాలో ఉన్న 8 జిల్లాలకు ఆర్థికసాయం కింద నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రిని కోరినట్లు తెలిసింది. సుమారు గంటపాటు జరిగిన భేటీలో ఇంకా పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు సమాచారం. అలాగే కొత్త రుణాలపైనా చంద్రబాబు ప్రధాని వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. వైఎస్ జగన్ హయాంలో చేసిన రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ప్రధానిని కోరినట్లు సమాచారం.మరోవైపు ప్రధానమంత్రితో భేటీ ముగిసిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. వివిధ అంశాలపై ఆర్థిక మంత్రితో చర్చించారు. కేంద్రం నుంచి ఏపీకి రావాల్సిన సాయం గురించి ఇరువురూ చర్చించినట్లు తెలిసింది. విభజన హామీలు, ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు, రాజధానికి సహకారం వంటి అంశాలపైనా చర్చించారు. అంతకుముందు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు గురించి ఆయనతో చర్చించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో కూడా చంద్రబాబు భేటీ కానున్నారు. రాష్ట్ర అంశాలతో పాటుగా పలు రాజకీయ విషయాలపైనా ఇరువురు నేతలు చర్చించే అవకాశాలు ఉన్నాయి.

# దసరా నుంచే స్కిల్ యూనివర్సిటీ

తెలిపారు. ఇక ఈ స్కిల్ యూనివర్సిటీలో నిర్వహించనున్న వివిధ విభాగాల్లో ట్రైనింగ్ ఇచ్చేందుకు దేశంలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్‌బీఐ, న్యాక్, డాక్టర్ రెడ్డీస్, టీవీఏజీఏ, అదానీ, సీఐఐ లాంటి సంస్థలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఈ స్కిల్ యూనివర్సిటీకి సంబందించిన లోగోను, వెబ్‌సైట్‌ను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు. ఈ స్కిల్ యూనివర్సిటీలో కోర్సు పూర్తి చేసిన వారికి మంచి ప్యాకేజీతో కూడిన ఉద్యోగాలను కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# జగన్ ప్రయోగాలు రివర్స్

ప్రభుత్వం పదేపదే ప్రతి మీటింగ్ లో, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంది.అయితే అదే దస్తావేజు లేఖర్లు లేకుండా ఒక్క రిజిస్ట్రేషన్ కూడా చేయలేని పరిస్థితి ఏర్పడటంతో వైసీపీ నాయకులతో పాటు గ్రామ సచివాలయం ఉద్యోగులు అప్పట్లో ప్రజలకు సమాధానం చెప్పలేక ఇబ్బంది పడ్డారు. రెండున్నర ఏళ్ల సమయంలో చిత్తూరు జిల్లాలోని గ్రామ సచివాలయాల్లో కేవలం 110 ఆస్తుల రిజిస్ట్రేషన్లు మాత్రమే జరగడం విశేషం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్లను పూర్తిగా రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ఆ ప్రాంతాలకు మహర్దశ

ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇక హైదరాబాద్ మహా నగర పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఉన్న నాలుగు జోన్లకు ఆరు జోన్లకు విస్తరించి పలు కార్పొరేషన్లు, గ్రామాలు జీహెచ్‌ఎంసీలో విలీనం చేశారు.తాజాగా జలమండలి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో పక్కా డ్రైనేజీ వ్యవస్థను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అన్ని చోట్ల పకడ్బందీగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తోంది. ప్రస్తుతం ఔటర్ రింగు రోడ్డు లోపల జీహెచ్‌ఎంసీ పరిధిలో 14 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లు ఉన్నాయి. గతంలో జీహెచ్‌ఎంసీలో కలిసిన 12 మున్సిపాలిటీలు, ప్రస్తుతం ఔటర్ చుట్టూ విస్తరించి ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పాత పైపులైన్ల ఉన్నాయు. వీటి కారణంగా డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ దారుణంగా మారింది. నీరు శుద్ధి చేయకుండానే సమీపంలోని చెరువులు, కుంటలు, మూసీ నదిలో ఆ నీరు వచ్చి చేరుతోంది. ఈ నేపత్యంలో ఔటర్ పరిధిలోకి వచ్చే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో డ్రైనేజీ వ్యవస్థ అవసరమని జలమండలి అధికారులు గుర్తించారు. ఈ మేరకు దాదాపు 4,600 కిలోమీటర్లు కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మూసీ నదిని ప్రక్షాళన చేపట్టాలని కూడా ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే మూసీలో స్వచ్ఛమైన నీటిని పారించాలంటే ముందుగా హైదరాబాద్ చుట్టూ ఉన్న మురుగు నీటికి అడ్డుకట్ట వేయాల్సి ఉంటుంది.అందుకు అనుగుణంగా త్వరలోనే ఔటర్ పరిధిలో కేంద్ర ప్రభుత్వ అమృత్ స్కీం, తెలంగాణ ప్రభుత్వ వాటాతో 32 మురుగు శుద్ధి కేంద్రాలు నిర్మించేందుకు సిద్ధమైంది. మూసీకి ఇరువైపులా కాలనీలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు, వ్యర్థాలతో వచ్చే నేరుగా మూసీ నదిలోకి చేరకుండా వాటిని శుద్ధి కేంద్రాల్లోకి మళ్లించనున్నారు. అక్కడ ఆ నీటిని శుద్ధి చేసి అనంతరం మూసీలోకి వదలనున్నారు. ఔటర్ లోపల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో ఆయా ప్రాంతాలకు మహర్దశ పట్టనుంది.

# ధవళేశ్వరం ఇరిగేషన్ ఆఫీసు వద్ద పత్రాలు దగ్ధం

చెబుతున్నారు. లెఫ్ట్ కెనాల్ అధికారుల ఆఫీసులో కింద పేపర్స్ ఉంటే స్వీపర్ బయట పడేయగా చెత్త పేపర్లు అని కాల్చివేశారని చెప్పారు. పేపర్స్ పై సంతకాలు ఏమీ లేవు అని, అయితే సగం కాలిన పేపర్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిలో కొన్ని ఆధార్ కార్డులు ఉన్నాయి. పేపర్లపై ఎలాంటి సంతకాలు లేవు కనుక అంత ఇంపార్టెంట్ కాదన్నారు. అయితే ఏ పేపర్స్ దగ్ధం చేయాలన్నా తన అనుమతి తీసుకొవాలని... అలా ఎందుకు జరగలేదు, పేపర్లు ఎవరు కాల్చారో విచారణ చేపడతాం అన్నారు.

### రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి కామెంట్స్

ఈ ఘటనపై రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ధవళేశ్వరం ఇరిగేషన్ కార్యాలయంలో కొత్త బీరువాలు వచ్చాయని, ఫైల్స్ అన్ని బీరువాలో సర్దిపెట్టారు. బీరువాలో వేస్ట్ పేపరు తీసి, దగ్ధం చేసామని చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. మదనపల్లి సబ్ కలెక్టరేట్ లో జరిగిన ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే విచారణ చేపట్టింది. ధవళేశ్వరంలో సగం కాలిపోయిన కాగితాలపై అధికారులు సంతకాలు లేవు, కనుక అవి అంత ముఖ్యమైన పేపర్లుగా అనిపించలేదు. పూర్తి విచారణ జరిపి వివరాలు వెల్లడిస్తామని' బుచ్చయ్య చౌదరి అన్నారు.ఏపీలో భూ కబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయని, ఈ ఘటనపై ఇరిగేషన్ సూపరింటెండ్ కుమారి బాధ్యత వహించాలన్నారు. కాగా, అక్కడ పేపర్లు దగ్ధం చేసిన యువతి విశాఖకు వెళ్లినట్లు చెబుతున్నారు. అయితే సరిగ్గా ఇప్పుడే అంత అత్యవసరంగా సెలవు పెట్టాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. సగం కాలిన పేపర్లన్నీ పోలీస్ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలన్నారు.

### వైసీపీ పనేనని రామానాయుడు ఆరోపణలు

ఆ పత్రాలను వైసీపీ నేతలే తగలబెట్టి ఉంటారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను కప్పి పుచ్చేందుకు ఈ పని చేసి ఉంటారని అనుమానించారు. నిందితులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

### ఆధారాలు ఉంటే కేసు పెట్టాలన్న అంబటి రాంబాబు

ధవళేశ్వరం ఇరిగేషన్ ఆఫీసులో పత్రాలు కాలిపోవడాన్ని సైతం టీడీపీ రాజకీయం చేస్తుందంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. వైసీపీ నేతలు ఈ పని చేశారని నిరూపించేందుకు మీ వద్ద ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో అగ్నిప్రమాదం జరిగితే పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పని అని దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు పోలవరంపై తమ తప్పుల్ని కప్పి పుచ్చుకునేందుకు వైసీపీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

# ట్రెయినీ డాక్టర్ హత్యాచారం కేసులో ఊహించని ట్విస్ట్

స్పందించారు. సోషల్ మీడియాలో, ప్రధాన మీడియాల్లో ప్రచారం అవుతున్న విషయాల్లో చాలా వరకు నిజం కాదని, ఆ వదంతుల్లో వాస్తవం లేదని కోల్‌కతా పోలీసులు కొట్టిపారేశారు. డాక్టర్ పోస్టుమార్టం ప్రక్రియ మేజిస్ట్రేట్ ఎదుట జరగగా, వీడియో తీశారు. అయితే ఆమె శరీరంలో ఎక్కడా ఎముకలు విరిగినట్లు పోస్టుమార్టం రిపోర్టులో లేదన్నారు కోల్‌కత్తా పోలీస్ కమిషనర్ వినేశ్ గోయల్ సామూహిక అత్యాచారం జరిగిందని, శరీరంలో దాదాపు 150 మిల్లీగ్రాముల వీర్యం ఉందన్న ప్రచారంలో నిజం లేదన్నారు. డాక్టర్ తల్లిదండ్రులు కోర్టులో వేసిన పిటిషన్ వల్లే చాలా వరకు వదంతులు పుట్టుకొచ్చాయన్నారు. వినేశ్ గోయల్ మాట్లాడుతూ ట్రెయినీ డాక్టర్ శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం గుర్తించారనేది నిజం కాదన్నారు. కొందరు ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ఈ కేసు వివరాలపై దుష్ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ట్రెయినీ డాక్టర్ ది "అసహజ మరణం"గా పోలీసులు కేసు నమోదు చేయడం సైతం వివాదాస్పదమైంది. ఆసుపత్రి నుంచి పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంపై కలకత్తా హైకోర్టు ప్రశ్నించింది. ఎలాంటి ఫిర్యాదు రానప్పుడు అసహజ మరణం కేసు నమోదు చేయడం సాధారణ ప్రక్రియ అన్నారు. కేసు ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తమపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆమె తల్లిదండ్రులు కొందరు అనుమానితుల పేర్లను సీబీఐకి ఇచ్చారని, కొన్ని సోషల్ మీడియా పోస్టులతో సహచర డాక్టర్లను అనుమానితులుగా ప్రచారం జరిగింది. కానీ వాస్తవం ఏంటంటే ఇప్పటివరకూ ఒక్క వాలంటీర్ సంజయ్ రాయ్ పేరు మినహా ఏ ఇతర అనుమానితుల పేర్లను రికార్డుల్లో పేర్కొనలేదు. నిందితుడైన వాలంటీర్ ను పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. రాత్రివేళ ప్రభుత్వ ఆసుపత్రిలో పీజీ సెకండియర్ చదువుతున్న జూనియర్ డాక్టర్ విధుల్లో ఉన్నారు. కానీ అనూహ్యంగా మరుసటి రోజు ఉదయం 10 గంటలకు హాస్పిటల్ సెమినార్ హాలులో ఆమె అర్ధనగ్న స్థితిలో చనిపోయి కనిపించారు. దేశ వ్యాప్తంగా నిరసన, ఆందోళన జరగడంతో ఈ కేసును కలకత్తా హైకోర్టు సీబీఐకి బదిలీ చేసింది. నిందితుడికి ఉరిశిక్ష వేయాలంటూ సీఎం మమతా బెనర్జీ సైతం ర్యాలీలో పాల్గొన్నారు. కేసు దర్యాప్తు ఆదివారం లోపు పూర్తి చేయాలని సీబీఐకి, పోలీసులకు ఆమె అల్టిమేటం ఇచ్చారు.

### కోహెడ మండలం ఆర్ఐ సురేందర్‌కు..

# ఉత్తమ సేవ పురస్కారం



**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం 78 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందించే సేవా పురస్కార అవార్డు ప్రశంసా పత్రాలను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరియు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, చేతుల మీదుగా కోహెడ మండల రెవెన్యూ కార్యాలయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్, సేవలు గుర్తించి ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రశంసా పత్రాన్ని అందుకోవడం కోహెడ మండల తాసీల్దార్ కె. సురేఖ, సహ ఉద్యోగులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ ను, అభినందించారు.

# హబ్సీ గూడ రోడ్డు ప్రమాదం

### - విద్యార్థిని మృతి

**మేడ్చల్** హబ్సిగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన లో నాచారం ప్రసాద్ హాస్పిటల్ లో చికిత్స పోతుందుతూ విద్యార్థిని మృతి చెందింది. ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా వుంది. మృతురాలు విద్యార్థిని తార్నాక లో కిమ్టి కాలానికి కి చెందిన సాత్విక. హబ్సిగూడ లోని గౌతం మోడల్ స్కూల్ లో 10వ తరగతి చదువుతోంది.

# దంత వైద్యుల నిరసన ర్యాలీ

**సికింద్రాబాద్** కలకత్తాలో జూనియర్ వైద్యురాలి పై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు నిరసన ర్యాలీ చేపట్టారు. పరేడ్ మైదానం నుండి క్లాక్ టవర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి బాధిత వైద్యురాలికి సత్వర న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. వెంటనే కేసులు సిబిఐ కి అప్పగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను అమల్లోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. వైద్యుల విషయం లో ప్రభుత్వాలు ఆలోచించి నూతన చట్టాలు తీసుకువచ్చి వైద్యుల భద్రతను మెరుగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డెంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అభేద్ అలీ,సెక్రటరీ సుభాష్, పవన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైకు దొంగల కుటుంబం అరెస్టు

**హైదరాబాద్** జల్సాలకు అలవాటు పడి బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులను అరెస్టు చేసిన ఓయూ పోలీసులు. అబ్దుల్ సమద్, సాహేర భార్యాభర్తలు తన కొడుకుతో కలిసి బైక్ దొంగతనాలకు పాల్పడుతూ బైకులను జల్సా చేస్తున్నారు. ఈస్ట్ జోన్ ఏసిపి జగన్ ఆధ్వర్యంలో సి సి కెమెరాల ఆధారంగా అబ్దుల్ సమద్ , రాము, రాజేష్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 11 బైకులను స్వాధీనం చేసుకున్నాము అబ్దుల్ సమద్ భార్య సాహెరా కోసం ఒక క్రైమ్ టీం వెతుకుతుంది ఆమెని కూడా అరెస్టు చేస్తాము అన్నారు.

### శ్రీశైలం తెలుగు యూనివర్సిటీ

# సమీపంలో చిరుత పులి సంచారం

**శ్రీశైలం** నంద్యాల జిల్లా శ్రీశైలం మహాక్షేత్రంలోని తెలుగు యూనివర్సిటీ వద్ద గల ప్రహరీ గోడపై చిరుత పులి సంచరించడం స్థానికంగా కలవరపెడుతుంది. ఈరోజు సాయంత్రం 6 గంటల సమయంలో రుద్రపార్కు సమీపంలోని ప్రహరీ గోడపై చిరుతపులి నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలను చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అక్కడే ఉన్న కొందరు చిరుతపులి సంచారాన్ని వారి సెల్ ఫోన్ లో వీడియో దృశ్యాలను చిత్రీకరించారు సాయంత్రం సమయంలోనే చిరుతపులి జన సంచారంలోకి రావడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తరచూ పలుమార్లు ఇదే పరిసర ప్రాంతాల్లోనే చిరుత పులి సంచారాన్ని తాము చూసామంటూ స్థానికులు చెబుతున్నారు అయితే ఈవిషయంపై అటవీశాఖ అధికారులు,దేవస్థానం అధికారులు చిరుత పులి తిరుగుతున్న ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు.మరోపక్క అటవీ ప్రాంతం దగ్గరలోనే ఉండడంతో చిరుత పులులు పలుమార్లు సంచరించడం పరిపాటిగా మారింది...

# రైతుల కష్టం నీటి పాలు

**అదోని** రైతులు కష్టం నీటి పాలు , లక్షలు విలువ చేసే వేరుశనగ తడిసి ముద్దైంది.కర్నూలు జిల్లా ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు రైతులు వేరుశనగ విక్రయానికి తీసుకొచ్చారు.ఒక్కసారిగా వర్షం రావడంతో మార్కెట్ యార్డులో విక్రయానికి రాశులు పోసిన వేరుశనగ దిగుబడులు వర్షపు నీటితో తడిసి ముద్దయ్యాయి. దీంతో లక్షలు విలువచేసే వేరుశనగ నీటిలో మునిగిపోవడంతో లక్షల్లో నష్టపోయామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.లక్షలు విలువ చేసే వేరుశనగా నీటి పాలైయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు వచ్చినప్పుడు దిగుబడులు కాపాడుకోవడానికి కనీస వసతులు కల్పించలేని మార్కెట్ యార్డ్ అధికారులపై రైతులు మండిపడ్డారు తమకు జరిగిన నష్టాన్ని అధికారులు భరించాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**విజయనగరం** విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం మంగళ్ పాలెం గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఒక కారు వేగంగా వచ్చి లారీని వెనుకనుడి ఢీ కొట్టింది. ప్రమాద సమయంలో కారులో వున్న నలుగురు యువకులు మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే ఓ యువకుడు మరణించగా మరో యువకుడు కి తీవ్ర గాయాలు అయ్యాయి.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి కృష్ణన్ పాల్ గుర్జార్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పంకజ్ మిథాల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, తెలంగాణ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ప్రముఖులకు వేదపండితులు వేదాశీర్వచనం అందించగా?. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# బస్సు బైక్ ఢీ వ్యక్తి స్పాట్లో మృతి

### మండల కేంద్రమైన గోనెగండ్ల సమీపంలో యాక్సిడెంట్




పరిధిలోని గ్రామం రహదారి లో నిన్న ఉదయం 8ఎనిమిది గంటల సమయం లో గంజహల్లి గ్రామానికి చెందిన దర్గయ్య అనే వ్యక్తి పనులను మొత్తం గోనెగండ్లకు వచ్చి తిరిగి వెళుతుండగా గోనెగండ్లకు గ్లోబుల్ స్కూల్ బస్సు గంజాహల్లికి వెళుతుండగా బస్సు నంబర్ 15ఎ.6619/ ఎదురుగా వస్తున్న బైకులు ఢీకొనడంతో స్పాట్లు మృతి చెందాడు విషయం తెలుసుకున్న బంధువులు తల్లిదండ్రులు ఘటన స్థలానికి వచ్చి చూడగా దరగన్న స్పాట్లో మృతి చెందడంతో బోరున విలపించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు

# ప్రభాస్‌తో హను రాఘవపూడి మూవీ

## పూజాకార్యక్రమాలతో ప్రారంభం



వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ తర్వాత సినిమాను ప్రారంభించారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన హీరోగా రానున్న సినిమా మొదలైంది. నేడు పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నారు. పూర్తిస్థాయి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఇప్పటికే విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రం కోసం మూడు పాటలు కూడా కంపోజ్ చేసినట్లు హను రాఘవపూడి ఓ సందర్భంలో తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ను తీసుకుంటున్నట్లు వచ్చిన రూమర్స్‌ను ఆమె ఇటీవలే ఖండించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని పేర్కొన్నారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు రామ్‌చరణ్

## 14 ఏళ్ల తరవాత రావడం ఆనందంగా ఉందని వ్యాఖ్య



ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరుగుతోన్న 'ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'కు గౌరవ అతిథిగా రామ్‌చరణ్ హాజరయ్యారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను 'ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్'గా అంతర్జాతీయ వేదికపై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నారు. 14 ఏళ్ల క్రితం 'ఆరెంజ్' సినిమా కోసం ఆస్ట్రేలియాలోని ఈ ప్రదేశానికి వచ్చాను. అది నా మూడో చిత్రం. 30 రోజులు చిత్రీకరణ ఇక్కడే జరిగింది. షూటింగ్ పూర్తయి భారత్‌కు వెళ్లే సమయంలో భావోద్వేగానికి గురయ్యాను. ఇక్కడి ప్రజల ప్రేమను, ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఇండియన్స్ ఇక్కడ కనిపిస్తున్నారు. నా హోం టౌన్‌కు వచ్చినట్లు అనిపిస్తోంది. మీ అందరినీ చూస్తుంటే ఆనందంగా ఉంది. భారతీయ చిత్రపరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉంది.

మీ అందరి వల్లే ఇది సాధ్యమైంది. ఈ ఈవెంట్ ఎప్పటికీ ప్రత్యేకమే' అని చెప్పారు. ఆస్ట్రేలియాలో మన జాతీయ జెండాను ఎగురవేసిన రామ్ చరణ్.. అక్కడ అభిమానులతో కలిసి ఫొటోలు దిగారు. వాళ్లతో కలిసి సరదాగా సమయాన్ని గడిపారు. ప్రస్తుతం ఈ హీరో 'గేమ్ ఛేంజర్' తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో ఇది రానుంది. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. డిసెంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 22 నుంచి ఓటిటిలోకి కల్కి

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి అధికారికంగా ఓ ప్రకటన వెలువడింది. ఆగస్టు 22 నుంచి దీని హిందీ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఇక ఇదే తేదీ నుంచి తెలుగు, తమిళంతో సహా మిగతా భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!



# థియేటర్లకు రాకుండా చేస్తున్నాం

## దిల్‌రాజు ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రేక్షకులు థియేటర్స్‌కు రాకుండా మేమే చెడగొట్టామని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు అన్నారు. నాలుగు వారాలకే సినిమాను ఓటీటీలోకి తీసుకురావడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాఖ్యానించారు. ఎప్పటి కప్పుడు పరిశ్రమలోని పరిస్థితులను అంచనా వేస్తూ, అందుకు తగినట్లు సినిమాలు నిర్మించే వారిలో దిల్‌రాజు ఒకరు. తాజాగా ఓటీటీలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్‌టాపిక్ అయ్యాయి. 'రేవు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కొత్తవాళ్లతో సినిమాలు తీసే పక్రియ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, 99శాతం ఫెయిల్ అవుతాయి. ఒకశాతం మాత్రమే సక్సెస్ రేట్. కెరీర్ తొలినాళ్లలో నేను సినిమాలు తీసేటప్పుడు నా సినిమాకు ఆడియన్స్ ఎలా వస్తారు? ఇంకా ఏమేం యాడ్ చేయాలి? అనుకుంటూ తీసేవాడిని. సినిమా తీయడం ఈ రోజుల్లో గొప్ప కాదు. ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి ఆ మూవీని చూడటమే బిగ్ ఛాలెంజ్. మేము తీసిన 'బలగం', 'కమిటీ కుర్రోళ్ళు' నెమ్మదిగా మౌత్ టాక్ ద్వారా ప్రేక్షకులకు చేరాయి. అదే సమయంలో సినిమా బాగుందని రివ్యూలు ఇవ్వడం కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. అసలు ప్రేక్షకులను చెడగొట్టింది మేమేలెండీ.. 'మీరు ఇంట్లో కూర్చోండి. నాలుగు వారాల్లో ఓటీటీకి తెస్తాం' అని థియేటర్‌కు రాకుండా చేసుకున్నాం. ఈ సినిమా (రేవు) చూసి నేను కూడా రివ్యూ ఇస్తా (నవ్వులు). మంచి సినిమా.. అదీ చిన్న మూవీ అయితే, ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి' అని దిల్‌రాజు అన్నారు. ప్రస్తుతం దిల్‌రాజు వ్యాఖ్యలపై అటు ఇండస్ట్రీతో పాటు, ఇటు సామాజిక మాధ్యమాల వేదికగానూ చర్చ జరుగుతోంది. కరోనా తర్వాత వందల చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. థియేట్రికల్ రన్ బాగున్న సినిమాలు కూడా ముందుగానే స్ట్రీమింగ్‌కు వచ్చేశాయి. సినిమా విడుదలకు ముందే ఓటీటీ సంస్థలతో చిత్ర బృందాలు చేసుకున్న ఒప్పందాల కారణంగా రాక తప్పని పరిస్థితి. 'సలార్', 'టిల్లు స్క్వేర్', 'ది ఫ్యామిలీ స్టార్' వంటి చిత్రాలన్నీ జయాపజయాలతో సంబంధం లేకుండా త్వరగా ఓటీటీ బాటపట్టాయి. ఈ ఏడాది 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ'లు మాత్రం ఓటీటీలోకి వచ్చేందుకు కనీసం 50 రోజులు ఆగాయి. మరోవైపు ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి సినిమా చూసే పరిస్థితులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. టికెట్ ధరలు, పార్కింగ్ వసూళ్లు, తినుబండారాల ధరలు వెరసి నలుగురున్న కుటుంబ సినిమా చూడాలంటే తక్కువలో తక్కువ రూ.2వేలు ఖర్చు చేయాల్సిందే. వీటిని నియంత్రిస్తే, ప్రేక్షకుడు కచ్చితంగా థియేటర్‌కు వస్తాడన్నది సామాన్యుడి మాట. కనీసం 50రోజులు పూర్తయిన తర్వాతే ఓటీటీలో వచ్చేలా ఒప్పందం చేసకుంటున్నాయి. తాజాగా తమిళ చిత్ర నిర్మాతల మండలి కూడా కీలక నిర్ణయం తీసుకుంది. అగ్ర కథానాయకులకు సంబంధించిన ఏ సినిమా అయినా విడుదలైన తేదీ నుంచి 8 వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించింది. మలయాళంలోనూ ఇలాంటి చర్యలకు శ్రీకారం చుట్టారు.

# చలనచిత్ర అవార్డులు

## - విజేతలకు సినీ ప్రముఖుల అభినందనలు




70వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను శుక్రవారం కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. ఉత్తమ చిత్రం అవార్డు మలయాళ సినిమా 'ఆట్టమ్'ను వరించగా.. ఉత్తమ నటుడి పురస్కారం 'కాంతార' సినిమాకుగాను రిషబ్ శెట్టికి దక్కింది. ఉత్తమ నటి పురస్కారానికి నిత్యమీనన్ (ఔతిబితాజీ ఓ।నినీని) (తిరుచిత్రంబళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్)ను జ్యూరీ సంయుక్తంగా ఎంపిక చేసింది. 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకుగానూ ఈ అవార్డుల జాబితాను ప్రకటించారు. ఇక అవార్డులు వచ్చిన వారికి స్టార్స్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ వంటి వారంతా విజేతలకు అభినందనలు తెలిపారు. జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ ప్రాంతీయ చిత్రాల విభాగంలో తెలుగు నుంచి కార్తికేయ - 2 అవార్డు పొందటం సంతోషకరం. ఉత్తమ నటి నిత్యమీనన్, ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి, ఉత్తమ నృత్య దర్శకుడిగా ఎంపికైన జానీ మాస్టర్‌కు హృదయపూర్వక అభినందనలు అని పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ చలనచిత్ర పురస్కార విజేతలకు అభినందనలు. ఉత్తమ నటుడు రిషబ్‌శెట్టి, ఉత్తమ నటి నిత్యామేనన్.. ఉత్తమ చిత్రం 'ఆట్టమ్', 'కార్తికేయ 2' మేకర్స్‌కు అలాగే ఇతర పురస్కార గ్రహీతలందరికీ అభినందనలు అంటూ చిరంజీవి తెలిపారు. రిషబ్‌శెట్టికి అభినందనలు. 'కాంతార' చిత్రానికి ఉత్తమ నటుడి పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉంది. అందుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నవ్యక్తివి. 'కాంతార' చిత్రంలో నీ అభినయం గుర్తుకు వస్తే ఇప్పటికీ నాకు గూస్‌బంప్స్ వస్తున్నాయని ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ అవార్డ్ విజేతలందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. రిషబ్ శెట్టి ఉత్తమ నటుడు అవార్డుకు అర్హుడు. అలాగే నా చిరకాల స్నేహితురాలు నిత్యమీనన్ ఉత్తమ నటిగా అవార్డును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. జాతీయ అవార్డులు గెలుపొందిన అందరికీ నా శుభాకాంక్షలు. నిఖిల్, చందు మొండేటిలకు ప్రత్యేక అభినందనలు అని అల్లు అర్జున్ అన్నారు. ఇంకా పలువురు ప్రముఖులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాస్ హీరోగా కనిపించడమే

# ఇష్టం అంటున్న నాని

పక్కింటి కుర్రాడిలా కనిపించే నాని అష్టా చమ్మా చిత్రంతో హీరోగా పరిచయమయ్యాడు. ఆ తరువాత, ఈగ చిత్రంతో ఏకంగా దర్శకధీరుడు రాజమౌళి చిత్రంలో నటించే ఛాన్స్‌ను కొట్టేశాడు. ఆ తరువాత నానికి వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. ఎవడే సుబ్రమణ్యం, భీమిలి కబడ్డి జట్టు, అలా మొదలైంది, పిల్లా జమీందార్, భలే భలే మగాడివోయ్,జెర్సీ, నేనులోకల్, ఎమ్‌సీఎ, నిన్నుకోరి, శ్యామ్ సింగరాయ్, దసరా వంటి విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు.ఆయన ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం చిత్రంలో నటిస్తున్నాడు.. ఈ నెలలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేచురల్‌స్టార్‌గా పక్కింటి కుర్రాడిగా కనిపించే నానికి లవ్‌స్టోరీస్, ఫ్యామిలీఎంటర్‌టైనర్ చిత్రాలే ఇప్పటి వరకు హిట్స్‌ను తీసుకొచ్చాయి. అయితే నానికి మాత్రం తను మాస్ హీరోగా మాస్ ఎంటర్‌టైనర్ సినిమాలు చేయాలని కోరిక. అందుకే ఆ తరహా సినిమాలు వీ, దసరా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలను చేసి తన కోరిక తీర్చుకున్నాడు. అయితే ఆ చిత్రాలు నానికి అంతగా సంతృప్తి నివ్వలేదు. అందుకే సరిపోదా శనివారం తరువాత వరుసగా మూడు మాస్ సినిమాల్లో నాని కనిపించబోతున్నాడు. ప్రస్తుతం హిట్ 2 చిత్రంలో అర్జున్ సర్కార్‌గా కనిపిస్తున్న నాని త్వరలో మరో రెండు చిత్రాల్లో మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న నాని ఆ తరువాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరించాడు. ప్రస్తుతం సుజిత్ పవన్‌కళ్యాన్‌తో ఓజీ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా తరువాత నానితో చేయబోయే సినిమా వుంటుంది. అయితే ఈ చిత్రంలో నాని ఫెరోషియాస్, యాంగ్రిమెన్‌గా ఫుల్ మాస్ హీరోగా కనిపించబోతున్నాడట. ఈ విషయాన్ని నానినే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలియజేశాడు. అంతేకాదు తనను ఇలా ఓ మాస్ హీరోగా చూడాలన్న తన అభిమానుల కోరిక కూడా ఈ సినిమాతో తీరబోతుందని అంటున్నాడు నాని.



# పెండింగ్ పథకాలపై రేవంత్ కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కీలక నిర్ణయాల దిశాగా సీఎం రేవంత్ అడుగులు వేస్తున్నారు. విదేశీ పర్యటన ఆ తరువాత ఢిల్లీ టూర్ వెళ్లిన రేవంత్ పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పార్టీ ప్రభుత్వ పరంగా తీసుకొనే నిర్ణయాల పైన పార్టీ నేతలతో చర్చించనున్నారు. తెలంగాణ నుంచి సీనియర్ నేత కేకే రాజీనామా చేసిన రాజ్యసభ స్థానంకు ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికతో పాటుగా పెండింగ్ హామీల పైన రేవంత్ కీలక ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.

### సమావేశం

ముఖ్యమంత్రి రేవంత్ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. నేడు ఈ సమావేశానికి నిర్ణయించారు. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నేత అభిషేక్ సింఘ్విని అధినాయకత్వం ఖరారు చేసింది. సీనియర్ నేత కేకే కాంగ్రెస్ లో చేరిన సమయంలో రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసారు. ఆ స్థానంలో కాంగ్రెస్ సింఘ్వీని ప్రకటించింది. ఢిల్లీ పర్యటనలో సింఘ్వీ తో రేవంత్ సమావేశం అయ్యారు. సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నిక కావటం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

### దిశా నిర్దేశం

ఈ ఎన్నిక పైన పార్టీ ఎమ్మెల్యేలతో రేవంత్ సమావేశంలో వివరించనున్నారు. అదే విధంగా రైతు రుణమాఫీ అమలు చేసిన విధానం గురించి ఎమ్మెల్యేలకు విశ్లేషించనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు చేస్తున్న తీరు గురించి చెబుతారని సమాచారం. ఇక.. పెండింగ్ లో ఉన్న హామీల అమలు పైన రేవంత్ క్లారిటీ ఇస్తారని తెలుస్తోంది. త్వరలోనే తెలంగాణలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. అదే విధంగా రైతుబంధు గురించి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు రేవంత్ సమాధానం ఇవ్వనున్నారు.

### అన్నీ అమలు చేస్తాం

ఇక, పీసీసీ చీఫ్ పదవి పైన పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే తన అభిప్రాయం చెప్పానని హైకమాండ్ ఎవరిని నియమించినా తనకు అభ్యంతరం లేదని రేవంత్ స్పష్టం చేసారు. ఇదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ పార్టీ నిర్ణయం ఏంటనేది రేవంత్ వెల్లడించే అవకాశం ఉంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలను ఈ సమావేశానికి ఆహ్వానించారు. వారిని కలుపుకు పోవాలని వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని పార్టీ ఎమ్మెల్యేలను దిశా నిర్దేశం చేయనున్నారు.

# ఏపీలో మరో 7 విమానాశ్రయాలు

## - 2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి



**న్యూఢిల్లీ /అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో మరిన్ని కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కానున్నాయి. ఈ విషయమై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన భేటీ వివరాలను వెల్లడించారు. ఏపీలోని విమానాశ్రయాల్లో టెర్మినల్ సామర్థ్యం పెంపు పనులు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం, విజయవాడ, కడప విమానాశ్రయాల్లో టెర్మినల్ పనులు జరుగుతున్నాయన్న రామ్మోహన్ నాయుడు పనులను త్వరగా పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. ఇదే సమయంలో ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మాణంపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో అదనంగా మరిన్ని కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్న రామ్మోహన్ నాయుడు ఎయిర్ పోర్టుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం భూమిని గుర్తిస్తే తమ శాఖ తరఫున సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, కుప్పం, దగదర్తి, నాగార్జునసాగర్‌లలో ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడు మరిన్ని ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు నిర్మించాలని సూచించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జునసాగర్, దగదర్తితో పాటుగా తుని, అన్నవరంలో కూడా ఎయిర్‌పోర్టులు నిర్మించే ఆలోచన చేయాలని చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. అలాగే తాడేపల్లిగూడెంలో ఉన్న పాత ఎయిర్‌స్ట్రిప్ అభివృద్ధి చేసే అవకాశాన్ని పరిశీలించాలని చెప్పినట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఒంగోలులోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ఉన్న అవకాశాన్ని పరిశీలించాలని చెప్పినట్లు తెలిపారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రైవేట్ అధీనంలో ఉన్న ఎయిర్ పోర్టును కూడా పబ్లిక్ ఎయిర్‌పోర్టుగా చేసే విషయమై ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అక్కడి ఆర్గనైజేషన్, రాష్ట్ర ప్రభుత్వం కలిసి కూర్చుని ఈ విషయమై చర్చిస్తే.. రెగ్యులర్‌గా విమాన సర్వీసులు నడిపే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. మొత్తంగా ఏపీలో ఉన్న ఏడు ఎయిర్‌పోర్టులను 14 విమానాశ్రయాలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు సూచించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న స్థలం, విమానాశ్రయాల ఏర్పాటుకు ఉన్న అవకాశాల గురించి అధ్యయనం చేస్తామన్న ఆయన అన్నీ కుదిరిన చోట త్వరగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈస్ట్ కోస్టుకు లాజిస్టిక్ హబ్‌గా ఏపీని తయారు చేయాలనేదే చంద్రబాబు ఆలోచనగా చెప్పిన రామ్మోహన్ నాయుడు అందుకే ఇన్ని ఎయిర్ పోర్టుల గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

# రుణమాఫీపై రాజుకున్న రాజకీయం

## - ఏ సెంటర్‌లోనైనా చర్చకు వస్తావా - ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్ - రేవంత్‌కు హరీష్ సవాల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ సంచలన వ్యాఖ్యలు చేసారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. తాము 17వేల కోట్లతో లక్ష రుణమాఫీ చేస్తే 36లక్షల మంది రైతులకు రుణ మాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ 17వేల కోట్లతో రుణ మాఫీ పూర్తిగా ఎలా అవుతుందని మాజీమంత్రి ప్రశ్నించారు. రేవంత్ పరిపాలనలో ఫ్లాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్ అని హరీష్ వ్యాఖ్యానించారు.

### ఎగనామం

రైతులకు ఎగనామం పెట్టి మొత్తం రుణమాఫీ చేసినట్లు ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ ను బీఆర్ఎస్ వదిలి పెట్టదని హెచ్చరించారు. కేబినెట్‌లో 31వేల కోట్లు అన్నారని.. బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు పెట్టారని చెప్పారు. తీరా రూ.17933 కోట్లు మాత్రమే ఇచ్చి 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని చెప్పుకొచ్చారు. రూ.14వేల కోట్లు కోత పెట్టి రుణమాఫీ పూర్తి అయ్యింది అంటున్నారని ఫైర్ అయ్యారు. రైతుల సంఖ్య 47లక్షలు అని చెప్పి 22లక్షల మంది రైతులకు మాత్రమే చేశారని లెక్కలు చెప్పారు.

### శ్వేతపత్రం

25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదని వివరించారు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. రేవంత్ ఎక్కడకు చెబితే అక్కడకు వస్తానని హరీష్ సవాల్ చేసారు. ప్లేస్ నువ్వే డిసైడ్ చెయ్ సంపూర్ణ రుణమాఫీ అయిందో లేదో రైతులనే అడుగుదాం అంటూ ఛాలెంజ్ విసిరారు.

కొడంగల్‌లో ఓడితే రాజీనామా చేస్తా అని చెప్పి మాట తప్పారని రేవంత్ పై మండిపడ్డారు. తెలంగాణ కోసం మాట మీద నిలబడి రాజీనామా చేసిన చరిత్ర తనదని గుర్తు చేసారు. ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని తాను చెప్పానని కానీ రుణమాఫీ కూడా సంపూర్ణంగా కాలేదన్నారు.

### జిల్లాల్లో ధర్నాలు

జిల్లాల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ధర్నాలు చేస్తున్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో రుణమాఫీ కాలేదని రైతులు నిరసన తెలిపారు. ప్రభుత్వ నిర్దేశించిన గడువులోగా తాము పంట రుణాలు తీసుకున్నామని, తమకు 2 లక్షలలోపు రుణాలు తీసుకున్నప్పటికీ మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రుణాలు మాఫీ చేయాలని ఏఈఓ ప్రశాంత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

### పోరాటం చేస్తాం

రేవంత్ రెడ్డి ఎనిమిది నెలల ప్రయాణం మోసమని ఆరోపించారు. రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదన్నారు. రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. రుణాలు తీసుకున్న మొత్తం రైతుల సంఖ్య ఎంత, రుణమాఫీ అయిన రైతుల సంఖ్య ఎంతనో పూర్తి వివరాలు బయట పెట్టాలన్నారు. రేవంత్ పరిపాలనలో ఫ్లాప్ రేవంత్ తొండిలో తోపు బూతులు తిట్టడంలో టాప్ అంటే వ్యాఖ్యానించారు. త్వరలోనే రైతుల పక్షాన బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుందని వెల్లడించారు.

# జగిత్యాల జర్నలిస్టుల దీక్షకు ప్రభుత్వ విప్ సంఘీభావం

## - సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జర్నలిస్టులు ఇళ్ల స్థలాల సాధన ఉద్యమ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట చేపట్టిన జర్నలిస్టుల నిరవధిక నిరసన దీక్ష కు హాజరై సంఘీభావం తెలిపి, జర్నలిస్టుల ఇండ్ల మంజూరుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యని స్వయంగా తీసుకెళ్తామని,15 రోజుల నిరసన దీక్షను నిమ్మరసం తాగించి విరమింపజేసిన ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.
ఈ సందర్బంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ముఖ్యమంత్రి కూడా నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటామని మాట ఇచ్చారన్నారు.ఎస్ఆర్ఎస్ఎస్పీ భూమి నా పరిదికి దాటి సీసీఎల్ఏ కు సంబంధించి ఉన్నది కాబట్టి పూర్తి స్థాయిలో హామీ ఇవ్వలేనని,జర్నలిస్టుల కోటాలో ఇళ్ళ విషయం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉందని, ఇండ్ల మంజూరుకు మనస్ఫూర్తిగా తప్పకుండా కృషి చేస్తాన్నారు.ప్రభుత్వ విప్ లక్ష్మణ్ మాట్లాడుతూ లక్ష్మణ్ జర్నలిస్టులది న్యాయమైన కోరికని, జర్నలిస్టులు బీద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారని, సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇండ్ల సమస్య తీసుకెల్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, నిరసన దీక్ష విరమించాలని కోరారు.

# సోది ఆపు దమ్ముంటే నన్ను ఆపు




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల పట్టణంలో ఓ వాహనదారుడు పోలీసులకే సవాల్ విసిరేలా బైక్ నంబర్ ప్లేట్‌పై రేడియం స్టికర్స్ అంటించుకున్నాడు.నంబర్ ప్లేట్ ఆర్టీఏ రూల్స్ ప్రకారం, ప్రాపర్‌గా పెట్టకపోగా దాని కిందనే 'సోది ఆపు.. దమ్ముంటే నన్ను ఆపు' క్యాప్షన్ రాశాడు. శనివారం జగిత్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రి వద్ద నిలిపి ఉంచిన ఆ బైక్ పట్టణ పోలీసుల కంట పడింది.దీంతో రియాక్ట్ అయిన పోలీసులు వెంటనే ఆ బండితో పాటు వాహన ఓనర్‌ను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే, బండికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# రాహుల్ ప్రధాని కావడం తథ్యం

## - ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా తీసుకెళ్లాలి - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు



**సూర్యాపేట (ప్రశ్న న్యూస్) :** 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.ఈ తరంలో ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588